
విలేకరులు కావలెను
స్వర్ణసాగరం దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని
మండల కేంద్రాలలో విలేకర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
9440352036

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 40 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | ఆదివారం 9 ఫిబ్రవరి 2025 | వెల : 2-00



- 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది
- కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది.
- బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు
- టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి

# బీజేపీ క్లీన్ స్వీప్

## 48 స్థానాలతో విజయకేతనం

*70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది.*

2



### ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు

- ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు: ప్రధాని మోదీ
- విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ
- అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు

2

### సీఎం రేసులో పర్వేష్ వర్మ

- గెలుపుపై తిరుగులేని ధీమాతో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను 4,089 ఓట్ల తేడాతో వర్మ ఓడించారు
- బీజేపీకి అతిపెద్ద సవాలుగా ఉన్న కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ "జెయింట్ కిల్లర్"గా నిలిచారు
- జాట్ ఫేక్టర్ కూడా ఆయనకు కలిసొచ్చే మరో అంశంగా చెప్పవచ్చు.

2

### ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా



- విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు
- ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా..
- బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా..
- ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్

2



### వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం

- రైలులో మతిపోయే ఫీచర్లు!
- ముంబై-అహ్మదాబాద్ మధ్య ట్రయల్ రన్ పూర్తిచేసుకున్న వందేభారత్ స్లీపర్ రైలు
- ప్రయాణంలో ప్రపంచస్థాయి అనుభూతులు అందించేలా డిజైన్
- భద్రతకు పెద్దపీట.. రైలులో 'కవచ్' వ్యవస్థ ఏర్పాటు
- మొత్తం 1,128 మంది ప్రయాణించే వెసులుబాటు
- ఆటోమెటిక్ డోర్లు, కుషన్డ్ బెర్త్‌లు, ఆన్‌బోర్డ్ వై-ఫై వంటి ఫీచర్లు

## ఢిల్లీలో బీజేపీ విజయం
# చరిత్రాత్మకం

- ప్రతిపక్షహోదా కావాలంటే 10శాతం సీట్లు దక్కాల్సిందే
- ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో అదే జరిగింది: సీఎం చంద్రబాబు..
- సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని, మౌలికవసతులు వస్తాయి
- ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బీజేపీ గెలిచింది
- తెలుగు రాష్ట్రాల్లో 3 వేల డాలర్ల తలసరి ఆదాయం ఉంది



స్వర్ణసాగరం అమరావతి

ఢిల్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత బీజేపీ విజయం చరిత్రాత్మకమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం అక్కడి ఎన్నికల్లో వర్కౌట్ అయ్యిందని, ఆ నినాదమే బీజేపీని గెలిపించిందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బీజేపీ గెలిచిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెద్ద సమస్యగా మారిందని, ఢిల్లీ నుంచి చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని, మౌలికవసతులు వస్తాయని అన్నారు. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలుకుతుందని చెప్పారు. 1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, వాటిని తెలుగుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. కొందరు నాయకుల సంక్షేమం ముసుగులో రాజకీయ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు ఏపీ సీఎం చంద్రబాబు ఏపీ, ఢిల్లీకి ఈ అంశంలో పలు పోలికలు - మిగతా3లో



### ఈ విజయంతో మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైంది

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని ప్రశంస
- మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమన్న జనసేనాని
- డబుల్ ఇంజన్ సర్కార్ తో ఢిల్లీలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని వ్యాఖ్య

స్వర్ణసాగరం అమరావతి


ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం వైపు పరుగులు పెడుతోంది. రెండుసార్లు అధికారం చేజిక్కించుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ సహా ఆ పార్టీ నేతలు ఘోరంగా ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీ సైతం చతికలపడిపోయింది. దీంతో బీజేపీ విజయం దాదాపు ఖరారయ్యింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దపై కాషాయం పార్టీ విజయ - మిగతా3లో



### మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు

- ఉత్తరాదిలో కూటమి నేతల హవా!
- మహారాష్ట్ర ఎన్నికల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం
- అక్కడ మహాయుతి కూటమి విజయం
- తాజాగా ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరపున క్యాంపెయిన్
- ఇప్పుడు దేశ రాజధానిలో ప్రభుత్వ ఏర్పాటు దిశగా దూసుకెళుతున్న బీజేపీ
- దీంతో కూటమి నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందంటున్న రాజకీయ విశ్లేషకులు

## కార్యదర్శుల సమావేశానికి
# పటిష్టమైన ఏర్పాట్లు



**సచివాలయంలో ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**

స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరుగునున్న కార్యదర్శుల సమావేశానికి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశ నిర్వహణకు రాష్ట్ర సచివాలయంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు అన్ని శాఖలకు చెందిన మంత్రులు ఈ సమావేశానికి హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎటు వంటి లోపాలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రొటోకాల్ ప్రకారం అందరికీ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ఆయా శాఖల మంత్రులకు అందుబాటులో సంబందిత కార్యదర్శులు ఉండే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖలకు చెందిన కార్యదర్శులు వారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలతో పాటు భవిష్యత్ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా ఈ సమావేశంలో వివరించే అవకాశం ఉన్నందున సమావేశ మందిరంలోని అన్ని టీవిలు, మైక్ లు చక్కగా పనిచేసేలా చూడాలన్నారు. సమావేశ మందిరంలో ఎటు వంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు - మిగతా3లో

# బీజేపీ క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది. 70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది. 2025లో టార్గెట్ ఫిక్స్ చేసుకుని మరీ మోదీ, అమిత్‌షా టీమ్ అనుకున్న లక్ష్యం సాధించింది. ఢిల్లీ ఎన్నికలకు ముందే బడ్జెట్‌ను (ఫిబ్రవరి 1)న బడ్జెట్ ప్రవేశపెట్టడం, మధ్యతరగతి వర్గానికి ఊరట కలిగించడం సహా అందుబాటులో ఉన్న అవకాశాలన్నింటినీ బీజేపీ ఉపయోగించుకుంది. దేశంలోనే కేజ్రీవాల్ అంత అవినీతిపరుడు, అబద్ధాలకోరును చూడలేదంటూ లిక్కర్ స్కామ్, శీష్ మహల్ వివాదాన్ని సమర్థవంతంగా ప్రచారం చేసింది. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటికీ ఢిల్లీలో అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని భరోసా ఇచ్చింది. యమునా జలాల్లో బీజేపీ విషం కలిగిందంటూ కేజ్రీవాల్ చివరి నిమిషంలో చేసిన ఆరోపణలను సైతం అంతే ధీటుగా తిప్పికొట్టింది. అవినీతికి చరమగీతం పాడతామని, అభివృద్ధికి పట్టం కడతామని ప్రజలను భరోసా ఇవ్వగలిగింది. బీజేపీ 'వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పత్ర' మేనిఫెస్టో మంత్రం ఢిల్లీ ఓటర్లపై పనిచేయగా, అవినీతి మరకలు, కుంభకోణాలు ఆప్ పార్టీ పాలిట శాపంగా మారాయి. ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్టుగానే భారతీయ జనతా పార్టీకి ఢిల్లీ ప్రజలు పట్టంకట్టారు.



**టాప్-3 ఔట్**

అసెంబ్లీ ఎన్నికల్లో వెలివడిన ఫలితాలు ఆప్‌ను ఘోరంగా దెబ్బతీశాయి. టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి చవిచూశారు. కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఓడిపోయారు. మనీష్ సిసోడియా జంగ్‌పురలో బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో 600 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. షాకుర్ బస్తీలో బీజేపీ అభ్యర్థి కర్నాల్ సింగ్ చేతిలో 19,000 కు పైగా ఓట్ల తేడాతో సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ సీఎం అతిషి మాత్రం తన సమీప బీజేపీ అభ్యర్థి రమష్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

**అభివృద్ధి గెలిచింది.. ప్రధాని మోదీ**

బీజేపీ గెలుపుపై ప్రధాన మంత్రి నరేంద్రం మోదీ ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల శక్తి అత్యున్నతమని, అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని అభివర్ణించారు. చారిత్రక విజయం అందించిన సోదరసోదరీమణులందరికీ అభినందనలు తెలిపారు. పార్టీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఢిల్లీ అభివృద్ధి, జీవన ప్రమాణాల పెరుగుదలకు కట్టుబడి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. రేయింబవళ్లు గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలను చూసి గర్విస్తున్నానని ట్వీట్ చేశారు.

**ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం: కేజ్రీవాల్**

ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఎన్నికల్లో ఓటమి తర్వాత అరవింద్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. గెలిచిన బీజేపీకి అభినందనలు తెలిపారు. పదేళ్ల పాటు ఢిల్లీ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడ్డామని, ఇక ప్రతిపక్షంగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చెప్పారు. ఎన్నికల్లో పోరాడిన ఆప్ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## అవినీతిపై సిట్...
## పర్వేష్ వర్మ సంచలన ప్రకటన



న్యూఢిల్లీ: ఆప్ అద్మీ పార్టీ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై దర్యాప్తునకు 'సిట్' ఏర్పాటు చేస్తామని బీజేపీ సీనియర్ నేత పర్వేష్ వర్మ తెలిపారు. న్యూఢిల్లీ ఈస్ట్ నియోజకవర్గం నుంచి అరవింద్ కేజ్రీవాల్‌పై 4,000 ఓట్ల ఆధిక్యంతో ఆయన విజయం సాధించడంతో పాటు పార్టీ 48 సీట్లు కైవసం చేసుకోవడంపై మీడియాతో మాట్లాడుతూ, కొత్త ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో 'సిట్' ఏర్పాటు ఒకటని చెప్పారు.

**సీఎం ఎవరంటే..**

పార్టీ ఎమ్మెల్యలతో సంప్రదించి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా పర్వేష్ వర్మ తెలిపారు. పార్టీ నిర్ణయం అందరికీ శిరోధార్యమని చెప్పారు. పార్టీ నాయకత్వం, ప్రధాని మోదీపై ప్రజలకు ఉన్న నమ్మకం వల్లే ఢిల్లీలో బీజేపీ ఘనవిజయం సాధించిందని అన్నారు. ఢిల్లీ ఓటర్లు, లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు, మోదీ కృషి వల్లే గెలుపు సాకారమైందని తెలిపారు. పార్టీ చీఫ్ జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్‌షా విస్తృత ప్రచారం సాగించి కార్యకర్తల్లో నైతిక స్థైర్యాన్ని నింపారని ప్రశంసించారు. ఈ విజయం ప్రతి ఒక్కరి విజయమని అబివర్ణించారు.

**ప్రాధాన్యతా క్రమాలు..**

మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, ప్రభుత్వ అవినీతిపై సిట్ ఏర్పాటు, యువనా రివర్ ఫ్రెంట్, కాలుష్యం తగ్గించడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటివి ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమాలుగా ఉంటాయని, అందరూ గర్వించదగిన రాజధానిగా ఢిల్లీని తీర్చిదిద్దుతామని చెప్పారు. 70 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా, ఆప్ 22 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.

## ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారు

గతంలో ఎన్నడూ లేనంతగా హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు. "ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు. అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ" అంటూ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు.

## ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నా

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించింది. దాదాపు 27 ఏళ్ల తర్వాత హస్తిన పీఠంపై కాషాయ పార్టీ జెండా ఎగురవేసింది.. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 సీట్లలో ఆధిక్యంతో ఉంది.. ఆమ్ ఆద్మీ పార్టీ 22 సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతోంది.. ఇక కాంగ్రెస్ పార్టీ అసలు ఖాతానే తెరువలేదు.. ఎలాంటి ప్రభావం కూడా కనిపించలేదు.. కేవలం బీజేపీ - ఆప్ పార్టీల మధ్యనే పోటీ కనిపించింది.. దాదాపు 12 ఏళ్ల తర్వాత కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ.. ఢిల్లీలో అధికారం కోల్పోయింది.. అయితే.. ఆ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సైతం న్యూఢిల్లీ స్థానంలో ఓటమి పాలయ్యారు.. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై బీజేపీ నేత పర్వేష్ వర్మ విజయం సాధించారు. అయితే.. ఢిల్లీ ఎన్నికల్లో ఓటమిపై అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ప్రజల తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నామని ఆప్ అధినేత కేజ్రీవాల్ పేర్కొన్నారు. విజయం సాధించిన బీజేపీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల ఆశలను బీజేపీ నెరవేరుస్తుందని అనుకుంటున్నా.. బీజేపీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నా.. అంటూ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో నిర్మాణాత్మక ప్రతిపక్ష



పాత్ర పోషిస్తాం.. ప్రజా సమస్యలపై మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తాను అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని.. ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆప్ పాలనలో10 ఏళ్లలో ఢిల్లీలో చాలా అభివృద్ధి పనులు చేశామని.. విద్య, వైద్యం, తాగునీటి విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషి చేశామని.. ఢిల్లీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశామన్నారు. ఆప్ కార్యకర్తలు ఎన్నికల్లో బాగా పనిచేశారు వారికి అభినందనలు అంటూ కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## సీఎం రేసులో పర్వేష్ వర్మ

**న్యూఢిల్లీ:** ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను నిజం చేస్తూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా లోక్‌సభ మాజీ సభ్యుడు., బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. తద్వారా బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో మొదటి స్థానంలో నిలిచారు. గెలుపుపై తిరుగులేని ధీమాతో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను 4,089 ఓట్ల తేడాతో వర్మ ఓడించారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్ కేవలం 4,568 ఓట్లకే పరిమితమయ్యారు. కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ సీఎం రేసులో మొదటి స్థానంలో నిలిచారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల వ్యూహంలో భాగంగా ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది బీజేపీ ముందుగా ప్రకటించలేదు. బీజేపీకి సీఎం అభ్యర్థి లేదని, ఓటమిని ముందే అంగీకరించిందని 'ఆప్' విమర్శలు గుప్పించినా బీజేపీ తమ వ్యూహం ప్రకారమే ముందుకు వెళ్లింది. సీఎం అభ్యర్థిని ప్రకటించకుండా ఎన్నికలకు వెళ్లినప్పటికీ బీజేపీ ఘనవిజయం సాధించడంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వ్యూహం ఫలించిందని స్పష్టమవుతోంది.

**వర్మకు కలిసొచ్చే అంశాలివే...**

బీజేపీ కొత్త సీఎంగా పర్వేష్ వర్మకు బీజేపీ పగ్గాలు అప్పగించే విషయంపై బీజేపీ అధికారికంగా ప్రకటించనప్పటికీ ఆయనకు కలిసొచ్చే అంశాలు చాలానే ఉన్నాయి. బీజేపీకి అతిపెద్ద సవాలుగా ఉన్న కేజ్రీవాల్‌ను ఓడించడం ద్వారా పర్వేష్ వర్మ "జెయింట్ కిల్లర్"గా నిలిచారు. జాట్ ఫేక్టర్ కూడా ఆయనకు కలిసొచ్చే మరో అంశంగా చెప్పవచ్చు. న్యూఢిల్లీ నియోజవర్గం జాట్ ఆధిపత్యం ఉన్న సీటు కానప్పటికీ జాట్ వర్గాన్ని బీజేపీ నిర్లక్ష్యం చేస్తోందని తరచు ఆప్ విమర్శలు గుప్పిస్తూ వచ్చేది.

## ఫిరాయించి పగ తీర్చుకున్నారు..
### ఆ 8 నియోజక వర్గాలు బీజేపీకి ఎలా దక్కాయంటే..



దేశ రాజధాని ఢిల్లీలో దాదాపు 26 ఏళ్ల తర్వాత బీజేపీ అధికార పీఠం దక్కించుకుంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంతో పాటు కార్యకర్తలు కూడా చెమటోడ్చి పని చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని విభేదాలు కూడా రచ్చ కెక్కి ఓటమికి కారణమయ్యాయి. గతేడాది ఆప్ ఎంపీ స్వాతి మలివాల్ చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం రేకెత్తించాయి. అలాగే ఆప్ నుంచి బీజేపీలోకి ఫిరాయించిన 8 మంది ఎమ్మెల్యేలు కూడా బీజేపీ విజయం కూడా పని చేశారు. దీంతో ఆ మొత్తం 8 నియోజక వర్గాల్లోనూ బీజేపీ అభ్యర్థులే గెలుపొందారు. ఢిల్లీలో పాలం, త్రిలోక్‌పురి, మదిపుర్, కస్తూర్బా నగర్, ఉత్తమ్ నగర్, బిజ్వాసన్, మెహ్రౌలీ, ఆదర్శ నగర్ అసెంబ్లీ స్థానాలను 2020 ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుచుకుంది. అయితే తాజా ఎన్నికల్లో ఆప్ పార్టీ అధినాయకత్వం ఈ 8 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చింది. మొత్తం 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెట్టింది. దీంతో ఆ ఎనిమిది మంది ఆప్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిపోయారు. బీజేపీ వారిలో ఒక్కరికీ సీటు ఇవ్వలేదు. కానీ, వారి సేవలను వినియోగించుకుంది. దీంతో తాజా ఎన్నికల్లో ఆ 8 నియోజకవర్గాల్లోనూ బీజేపీ జయకేతనం ఎగురవేసింది. అలా 2020లో ఆప్ పార్టీకి కంచుకోటగా నిలిచిన ఆ 8 నియోజకవర్గాలు తాజా ఎన్నికల్లో బీజేపీ చెంతకు చేరాయి. తాజా ఎన్నికల్లో న్యూ ఢిల్లీ సీటు నుంచి పోటీ చేసిన కేజ్రీవాల్ కూడా ఓడిపోయారు. అలాగే డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాతో పాటు పలువురు కీలక నేతలు కూడా ఓటమి పాలయ్యారు. పదేళ్లు అధికారంలో కొనసాగిన ఆప్ పార్టీలో అంతర్గత విభేదాలు కూడా బీజేపీ ఘనవిజయానికి తోడ్పాటునందించాయి.

## వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం



విజయవంతంగా ట్రయల్ రన్స్ పూర్తిచేసుకున్న వందేభారత్ స్లీపర్ రైలు ప్రయాణికులకు సేవలు అందించేందుకు ముస్తాబవుతోంది. ప్రయాణికులను అత్యంత వేగంగా గమ్యస్థానాలకు చేర్చే ఈ రైలులో ప్రయాణం సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండేలా డిజైన్ చేశారు. భారతీయ రైల్వేలో మైలురాయిగా మిగిలిపోనున్న ఈ రైలు ప్రయాణికులకు ప్రపంచస్థాయి అనుభూతిని అందించనుంది. రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్‌డీఎస్‌వో) ఆధ్వర్యంలో వందేభారత్ స్లీపర్ రైలు విజయవంతంగా ట్రయల్స్ పూర్తిచేసుకుంది. ముంబై-అహ్మదాబాద్ మధ్య 540 కిలోమీటర్ల మేర ఈ ట్రయల్స్ నిర్వహించారు. భారత తొలి వందేభారత్ స్లీపర్ రైలు నిర్మాణాన్ని చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ గతేడాది డిసెంబర్ 17న పూర్తిచేసింది. సెమీ స్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో చైర్ కార్లు అందుబాటులో ఉండగా, స్లీపర్ రైళ్లను సుదూర ప్రాంతాలు ప్రయాణించేలా డిజైన్ చేశారు. ప్రయాణికులు హాయిగా నిద్రించేందుకు అత్యున్నత సాంకేతికతతో బెర్త్‌లను డిజైన్ చేశారు. భద్రతా ఫీచర్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. అలాగే, స్మూత్ ట్రావెల్ అనుభూతి లభిస్తుంది. వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ఈ ఏడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య మరో 9 రైళు అందుబాటులోకి రానున్నాయి. వందేభారత్ రైళ్ల ఉత్పత్తి 2026-27 నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభం కానుంది. రైలులోని 16 కోచ్‌లను ఏసీ ఫస్ట్ క్లాస్, ఏసీ 2 టయర్, ఏసీ 3 టయర్లుగా విభజించారు. ఈ రైలు పూర్తి సామర్థ్యం 1,128 మంది. రైలులో క్రాష్ బఫర్లు, డీఫార్మేషన్ ట్యూబ్‌లు, ఫైర్ బారియర్ వాల్ ఉన్నాయి. అలాగే, ఆటోమెటిక్ డోర్లు, కుషన్డ్ బెర్త్‌లు, ఆన్‌బోర్డ్ వై-ఫై అందుబాటులో వుంటాయి. ఈ రైలుకు కవచ్ (రైలు ప్రమాదాల నుంచి నివారించే వ్యవస్థ) కూడా ఉంది. కాబట్టి ప్రయాణికుల భద్రత విషయంలో ఆందోళన అవసరం లేదు. ఫైర్ డిటెన్షన్ వ్యవస్థ కూడా ఏర్పాటు చేశారు. అంతేకాదు, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాద తీవ్రత తగ్గించేందుకు 'యాంటీ క్లైంబింగ్' ఫీచర్‌ను జోడించారు.

# మహారాష్ట్రలో పవన్, ఢిల్లీలో చంద్రబాబు

ఉత్తరాదిలో ఏపీ కూటమి నేతల హవా కొనసాగుతోంది. మొన్న మహారాష్ట్రలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం చేయగా, అక్కడ బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. నిన్న ఢిల్లీలో సీఎం చంద్రబాబు కాషాయం పార్టీ తరఫున ప్రచారం చేయగా... ఇప్పుడు బీజేపీ భారీ ఆధిక్యంతో ప్రభుత్వం ఏర్పాటు దిశగా దూసుకెళుతోంది. దీంతో మన నేతల హవా ఉత్తరాదిలో కూడా పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమికి మద్దతుగా గతంలో జనసేనాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా లాతూర్, షోలాపూర్, పుణే, డెగ్లూర్, బల్లార్ పూర్ లలో ప్రచారం చేశారు. ఆయన క్యాంపెయిన్ నిర్వహించిన నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి విజయఢంకా మోగించింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున సీఎం చంద్రబాబు ప్రచారం చేశారు. ప్రధానంగా తెలుగు వాళ్లు ప్రభావితం చేసే నియోజకవర్గాలలో ఆయన పర్యటించారు. చంద్రబాబు క్యాంపెయిన్ చేసిన





సహద్ర, షాదారా, సంగం విహార్, విశ్వాస్ నగర్ వంటి ప్రాంతాల్లో కాషాయ పార్టీ లీడింగ్‌లో కొనసాగుతోంది. కాగా, ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో బంపర్ మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం

-మొదటిపేజీ తరువాయి

ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకం అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేజ్రీవాల్ హయాంలోని ఢిల్లీ మోడల్ ఒక ఫెయిల్యూర్ మోడల్‌గా అభివర్ణించారు చంద్రబాబు. మౌలిక వసతుల గురించి పట్టించుకోకుండా ఢిల్లీని చెత్త నగరంగా మార్చేశారన్నారు. ఏపీలోని లిక్కర్ కుంభకోణం ముందు ఢిల్లీ లిక్కర్ స్కామ్ చాలా చిన్నదని అన్నారు చంద్రబాబు. వైసీపీ హయాంలో నాణ్యమైన లిక్కర్ సరఫరా చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ప్యాలెస్‌ల విషయంలోనూ ఏపీ, ఢిల్లీకి పోలికలు ఉన్నాయన్నారు చంద్రబాబు. రుషికొండలో ప్యాలెస్ కట్టుకున్నా.. ఢిల్లీలో శీష్ మహల్ కట్టుకున్నా.. వాటిలోకి అడుగుపెట్టలేకపోయారన్నారు. ఢిల్లీలో ఎన్డీఏ విజయం చరిత్రాత్మకమన్న సీఎం చంద్రబాబు.. వాయు కాలుష్యంతో పాటు.. రాజకీయ కాలుష్యంతో ఢిల్లీ వాతావరణం చెడిపోయిందన్నారు. చాలా మంది ఇతర నగరాలకు వెళ్లిపోయారు.. మోదీపై నమ్మకంతోనే బీజేపీని గెలిపించారన్నారు. కొందరు సంక్షేమం పేరుతో అవినీతి చేశారని.. ఏపీకి ఢిల్లీకి చాలా పోలికలు ఉన్నాయని.. బటన్ నొక్కే మోడల్ ఢిల్లీలోనూ విఫలమయ్యారని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ ప్రధాని మోదీ నాయకత్వాన్ని ఆమోదించారని.. తాజాగా ఢిల్లీ ప్రజలు కూడా మోదీ నాయకత్వాన్ని బలపరిచారని చంద్రబాబు చెప్పారు.

**ఎమ్మెల్యేకి సరిపోయే ఓట్లు వస్తే ఎమ్మెల్యేనే..**

మోదీ మోడల్ బాగుంది కాబట్టే గుజరాత్‌లో ఐదుసార్లు గెలిచారని.. అలా సుస్థిరత అభివృద్ధికి ఏ నాయకుడైనా ప్రయత్నించాలని చంద్రబాబు చెప్పారు. అలాకాకుండా 2.0 అని మాట్లాడితే అదొక మానసిక హింస అవుతుందన్నారు. మళ్లీ వాళ్లొస్తారనే మానసిక వేదన ప్రజలకు ఉండకూడదంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యేకి సరిపోయే ఓట్లు వస్తే ఎమ్మెల్యేనే.. ప్రతిపక్షహోదా కావాలంటే



10% సీట్లు దక్కాల్సిందే అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో 3 వేల డాలర్ల తలసరి ఆదాయం ఉందని, బిహార్‌లో అది ఇంకా 750 డాలర్లుగానే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లామని, మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయని సీఎం చెప్పుకొచ్చారు. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకమైన విషయమని, భారత్‌కు సరైన సమయంలో వచ్చిన సరైన నాయకుడు మోదీ అని చంద్రబాబు కొనియాడారు. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్.. గుజరాత్ అభివృద్ధికి కారణం అయ్యాయని, కొందరు నేతలు సంక్షేమం పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు.

అలాంటి నేతల కారణంగా రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు మండిపడ్డారు. ఆప్ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని, కొన్ని విధానాలతో అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పరిశుభ్రతను ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదని, లిక్కర్ స్కామ్‌లో చిక్కుకున్న ఎవ్వరూ బాగుపడలేదని అన్నారు. ఏపీ, ఢిల్లీలో ప్రజల ఆకాంక్షలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌ను కాటేశారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకంటూ చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో జగన్ రుషికొండ ప్యాలెస్ కడితే.. ఢిల్లీలో కేజ్రీవాల్ శీష్‌మహల్ కట్టారని మండిపడ్డారు. ఏపీలో బటన్ నొక్కే వ్యక్తికి ప్రజలు విరామం ఇచ్చారని అన్నారు. అలాగే ఇప్పుడు ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు.

ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలని... కానీ ఏపీ, ఢిల్లీలో ఈ అంశాలు తిరోమగనం చెందాయని అన్నారు. అయితే... ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు వెల్లడించారు. గుజరాత్ లో సుస్థిర పాలన కారణంగా వృద్ధి రేటు బాగా పెరిగిందని తెలిపారు. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ లో తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. మోదీ విధానాలు సరైనవని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ లో మోదీ తెచ్చిన విధానాలు అత్యుత్తమ ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

## ఈ విజయంతో మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైంది

-మొదటిపేజీ తరువాయి

ఢంకా మోగించడంతో ఎన్డీయే శ్రేణులు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు బీజేపీ కూటమికి శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ, కూటమి పార్టీలకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.."2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. ప్రధాని మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకం. ఈ తరుణంలో ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్రస్థాయికి చేరతాయి.

ఢిల్లీ అభివృద్ధికి, ఆ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. ప్రధాని మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ఢిల్లీ ప్రజలు విశ్వసించారు. దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అర్థం చేసుకున్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా కూటమిని ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతులయ్యారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో విజయానికి కారకులైన వారందరికీ హృదయపూర్వక అభినందనలు" తెలిపారు. హోంమంత్రి అమిత్ షా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధాని శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలకు ప్రజల మెప్పు ఉందని, నేటి విజయానికి అదే కారణమని పవన్ చెప్పారు. మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం అని పేర్కొన్నారు. ఈ గెలుపులో భాగస్వామ్యులైన వారందరికీ జనసేనాని అభినందనలు తెలియజేశారు.

## కార్యదర్శుల సమావేశానికి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలి

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి హాజరయ్యే ప్రముఖులు అందరికీ స్వాగతం పలికేలా ఫ్లెక్స్ బ్యానర్లు, సమావేశం వివరాలను తెలిపే బ్యాక్ డ్రాప్ లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా సమావేశం జరిగే మందిరాన్ని రకారకాల పూల కుండీలతో అందంగా అలంకరించాలన్నారు. సమావేశానికి సహాజరయ్యే ప్రముఖులు అందరికీ ఎక్కడ ఏ విధంగా భోజనాల ఏర్పాట్లు చేయాలి, సమావేశం జరిగే సమయంలో కాఫీ, టీ, స్నాక్స్ ను ఏ విధంగా పంపిణీ చేయాలనే అంశాలపై అధికారులకు ఆయన స్పష్టమైన సూచనలు చేశారు. సాధారణ పరిపాలనా శాఖ ప్రొటోకాల్ డైరెక్టర్ టి.మోహన్ తో పాటు ఐ.టి., ఐ%డ%పిఆర్ శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్‌కు డేంజర్ బెల్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ఎన్నికలు పూర్తయ్యి ఫలితాలు వెలువడ్డాక అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఒకటే టాపిక్ నడిచింది.. అదృష్టం ఆయనదే అంటూ కేవలం పొలిటికల్ సర్కిల్స్‌లో మాత్రమే కాదు అన్ని వర్గాల్లోనూ ఈ మాట వినిపించింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మంత్రివర్గ ఏర్పాటులో మంత్రులు పేర్ల జాబితాలో అనూహ్యంగా ఆయనపేరు రావడం అదృష్టం అంటే మామూలు అదృష్టం కాదు. మొత్తం మీద నక్కతోక తొక్కాడురా... అంటూ అన్ని వర్గాల ప్రజలు తెగ చర్చించుకున్నారు. పార్టీలోకి వచ్చి నెలరోజులు గడవకుండానే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఆపై ఎమ్మెల్యేగా గెలిచి, ఏకంగా మంత్రి పదవినే కొట్టేశారంటూ వస్తోన్న న్యూస్ నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఎప్పటి నుంచో పార్టీలో సీనియర్లుగా ఉన్నవారికి సైతం దక్కని అవకాశం దక్కిన ఆయనే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. అందుకే సుభాష్‌కు మంత్రి పదవి దక్కడం చాలా మందికి మింగుడుపడని అంశంగా మారింది. ఇదిలా ఉంటే సుభాష్‌పై పలు ఆరోపణలు ఇటీవల కాలంలో వెల్లువెత్తుతున్నాయి. పార్టీ సభ్యత్వాలు, పట్టభద్రుల ఓటు నమోదు విషయంలో స్వయంగా చంద్రబాబు నుంచే అక్షింతలు పడటం తెలిసిందే. ఇప్పుడు అనుచరుల తీరు మంత్రి సుభాష్‌కు తలనొప్పిగా మారుతోంది. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వస్థలం అమలాపురం. ఆయన టీడీపీలోకి రాకముందు వైసీపీలో ఉన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన కొందరు యువకులు మంత్రి పేరు చెప్పుకుని దందాలు చేస్తున్నారు. పి.గన్నవరం మండల పరిధిలో ఇటీవల ఇసుక తవ్వకాలకు సంబంధించి ఓ వివాదంలో ఇదే జరిగింది.

# వైసీపీ నుంచి మరో ఐదుగురు జంప్

**విజయవాడ :** వైసీపీకి షాక్ తప్పదా? ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్ళనున్నారా? అన్నింటికీ మించి ఓ ఐదుగురు ఎమ్మెల్యేలు ఒకేసారి జంప్ చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి దారుణ పరాజయం ఎదురయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన ఆ పార్టీకి దక్కింది కేవలం 11 స్థానాలే. ఓ ఐదు ఆరు జిల్లాల్లో అయితే కనీసం ఖాతా కూడా తెరవలేదు. అదే సమయంలో గెలిచిన 11 మందిలో జగన్మోహన్ రెడ్డి ఒకరు. పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి గెలిచారు. అలాగే మంత్రాలయం నుంచి బాలనాగిరెడ్డి, దర్శి నుంచి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గెలుపు పొందిన వారిలో ఉన్నారు. అయితే మిగతా ఆరుగురు మాత్రం రిజర్వుడ్ నియోజకవర్గాల నుంచి గెలిచిన వారే. అయితే అందులో ఐదుగురు వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం నడుస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభను బహిష్కరించింది. కేవలం ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసేందుకే సభకు హాజరైంది. అక్కడ నుంచి వివిధ కారణాలు చెబుతూ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదు. అదే సమయంలో శాసనమండలిలో మాత్రం వైసిపి ఎమ్మెల్సీలు పాల్గొంటున్నారు. వైసిపి పక్ష నేత బొత్స సత్యనారాయణ నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై గళం ఎత్తుతున్నారు. కానీ ఆ ఛాన్స్ ఎమ్మెల్యేలకు లేకపోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. పైగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. శాసనసభకు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలనుకుంటున్నారు కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు. కానీ అధినేత రాజకీయ కారణాలు చెబుతూ అడ్డుకోవడంతో వారిలో ఒక రకమైన అసంతృప్తి ఉంది.మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గత కొద్దిరోజులుగా వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇటీవల కర్నూలు జిల్లా వైసీపీ సమావేశానికి






కూడా ఆయన హాజరు కాలేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించిన ముఖం చాటేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయన కూటమి ప్రభుత్వంపై సాఫ్ట్ కార్నర్ తో ఉన్నట్లు సమాచారం. ఇంకోవైపు విశాఖ జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యే ఒకరు కూటమి పార్టీల నేతలతో సఖ్యతగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఓ అయిదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు ఒకేసారి టిడిపిలోకి ఫిరాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.అయితే కూటమిపటిష్టమైన స్థితిలో ఉంది. 164 అసెంబ్లీ సీట్లతో అంతులేని మెజారిటీతో ఉంది. తెలుగుదేశం పార్టీ 135 సీట్లతో తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అటువంటిది విపక్ష వైసిపి ఎమ్మెల్యేలు వస్తే తీసుకుంటుందా అన్న ప్రశ్న వినిపిస్తోంది. 2014లో టిడిపిలోకి 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అందులో కొందరు మంత్రి పదవులు దక్కించుకున్నారు. అయితే టిడిపికి అదో మాయని మచ్చగా మిగిలింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీలోకి సైతం ఓ నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు ఫిరాయించారు. అది కూడా వైసీపీకి ప్రతికూల ప్రభావం చూపించింది. ఇటువంటి అనుభవాల దృష్ట్యా చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు వస్తామంటే తీసుకుంటారా? ఆ పరిస్థితి ఉందా? అంటే మాత్రం సమాధానం దొరకడం లేదు. అయితే రాజకీయ వ్యూహంలో భాగంగా వైసీపీకి వారి గుడ్ బై చెప్పవచ్చు కానీ.. న్యూట్రల్ గా ఉంటూ వైసీపీ అధినేతను ఇబ్బంది పెట్టవచ్చు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## ఆ వీఆర్వో రూటే సపరేట్

**సమస్య చెబితే స్పందించరు**
**ఎటకారంగా సమాధానం చెబుతారు**
**రేషన్ బియ్యంలో ఆయనకి వాటా ఉందా..?**
**ఇంతకీ 36 బస్తాలు బియ్యం ఏమి అయ్యాయి?**






**స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి : పూడి గ్రామ రెవెన్యూ అధికారి రూటే సపరేటు ఆయన డిక్టేటర్ ఆయన చెప్పిందే.. వినాలి సమస్య చెపితే పట్టించుకోరు. సమస్యను తీసుకు వెళ్లిన వారిపై విరుచుకుపడతారు. గట్టిగా మాట్లాడితే నీవల్ల అయినది చేసుకో అంటారు.. ఆయన దగ్గరకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఆయన ఈ మండలా నికి కొత్త వీఆర్వో ఇక్కడకు వచ్చినప్పుడు నుంచి ఆ పంచాయతీ ప్రజలకు వీఆర్వో ఇతనే అని తెలియని పరిస్థితి. వీఆర్వోని తెలుసుకొని కొంతమంది వారి సమస్య కోసం తీరా ఆయన దగ్గరకు వస్తే ఎటకారమైన సమాధానం చెబుతూ... నోటికి వచ్చినట్లు మాట్లాడుతారు... ఏది ఏమైనాఈ వీఆర్వోతో పూడి గ్రామస్తులకు తలనొప్పిగా ఉంది. ఇతను అధికారులు చెబితే వింటాడా... అధికార పార్టీ నాయకులు చెబితే వింటాడా కూడా... తెలియని పరిస్థితి.** తొట్టంబేడు మండలంలోని పూడి గ్రామంలో 8 రోజులకే రేషన్ బియ్యం ఖాళీ అయ్యాయి. ఆ పంచాయతీకి 133 క్వింటాల బియ్యం వచ్చాయి. అయితే అందులో 95 క్వింటాల బియ్యం మాత్రమే వేశారు. మిగిలిన 18 క్వింటాలు బియ్యం. 36 బస్తాలు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. రేషన్ బియ్యం మాకు వెయ్యలేదంటూ శనివారం ఆ గ్రామ స్తులు రేషన్ దుకాణం దగ్గరకు వచ్చి తిరిగి వెళ్ళిపోతున్నారు. రేషన్ షాపులో రేషన్ లేకుండా ఖాళీగా దర్శనం ఇవ్వడంతో ఈ బియ్యం ఏమయ్యా అని గ్రామస్తులు గుసగుస లాడుతు న్నారు. రేషన్ మాకు వెయ్యలేదంటూ స్థానిక విఆర్ఓకి ఫిర్యాదు చేశారు. అయితే ఆ విఆర్ఓ రేషన్ షాప్‌కి వెళ్లి తనిఖీ చేయకనే షాపులో రేషన్ బియ్యం ఉన్నాయంటూ కట్టుకథలు చెబుతున్నాడు. తలారిని అడిగాను రేషన్ షాపులో రేషన్ ఉన్నాయని సాగులు చెప్పి తప్పించుకుంటున్నారు. అయితే ఆ తలారి శనివారం ఊర్లోనే లేరు ఆ రేషన్ బియ్యం మాయం అవ్వడంలో ఈ వీఆర్వో పాత్ర కూడా ఉంది అంటూ ఆ గ్రామస్తులు చెవులు కోరు కుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ తాసిల్దారు గారు మీరైనా స్పందించి మా గ్రామస్తులకు రేషన్ అందించాలంటూ పూడి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్య సమాధానం చెబుతూ ప్రజలకు అందుబాటులో లేని విఆర్ఓపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆపరేషన్ అరణ్య,,,,

**విజయవాడ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయితీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ పంచాయితీలలో ఎలాంటి సంస్కరణలు తీసుకొచ్చాడో మనమంతా చూస్తూనే ఉన్నాం. కేవలం ఆరు నెలల కాలం లో పల్లెల్లో ఉండే సమస్యలన్నిటినీ గ్రామసభలు ద్వారా తెలుసుకొని, వాటిని పరిష్కరించి, ప్రతీ పల్లెలోనూ రోడ్లను వేయించి చరిత్ర సృష్టించాడు. దేశం మొత్తం ఈ విషయం లో మన ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసేలా చేసాడు. రెండవ విడత గ్రామసభలు ఏర్పాటు చేసేలోపు, పవన్ కళ్యాణ్ తాను తీసుకున్న శాఖలలో ఒకటైన అటవీ శాఖపై ఇప్పుడు దృష్టి పెట్టాడు. అడవులను కేంద్రంగా చేసుకొని ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయో మనమంతా చూస్తూనే ఉన్నాం, ముఖ్యంగా శేషాచలం అడవుల్లో దొరికే ఎర్ర చందనాన్ని దోచుకుంటూ విదేశాలకు అక్రమ రవాణా చేయడం ఎన్నో దశాబ్దాల నుండి మనం చూస్తూనే ఉన్నాం. దురదృష్టం ఏమిటంటే అప్పట్లో పోలీసులే స్మగ్లర్లకు దారి చూపించేవారు. పవన్ కళ్యాణ్ 'ఆపరేషన్ అరణ్య' పేరుతో మన రాష్ట్రంలో ఉన్న అధ్వనులను ధ్వంసం చేస్తున్న వాళ్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ 'ఆపరేషన్ అరణ్య' ద్వారా ముఖ్యంగా ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా చేసేవారిపై ఉక్కుపాదం మోపనున్నాడు. అందుకు సంబంధించి అటవీ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసాడు. అంతే కాకుండా అటవీ భూములను ఆక్రమించిన వారిపై కూడా ఆయన చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ మొదలు పెట్టాడు. ఈ రెండు అంశాలలో ఇప్పటి వరకు చిన్నవాళ్లను టార్గెట్ చేసింది చాలు, ఇక నుండి పెద్దవాళ్ళను టార్గెట్ చేయాలనీ ఈ సందర్భంగా పోలీసులకు ఆదేశాలు జారీ చేశాడు. ఈ ఆపరేషన్ ద్వారా ఆయన వన్య ప్రాణుల సంరక్షణ వైపు కూడా ప్రత్యేక దృష్టి సారించాడు. అనేక ప్రాంతాల్లో ఏనుగులు అడవుల నుండి తప్పి పోయి జన సంచారం ఉన్న చోటుకి వచ్చి విద్వంసం సృష్టించడం వంటివి మనం చాలానే చూసాము. అలాంటి పరిస్థితులను రాకుండా చేయడానికి ఆయన చర్యలు చేపట్టబోతున్నాడు.అంతే కాకుండా అటవీ భూములను విస్తరింపజేసి పచ్చదనం ఉట్టిపడేలా ఆయన పలు జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఓవరాల్ గా ఆయన పంచాయితీ శాఖలో ఎలాంటి విప్లవత్వమక మార్పులు తీసుకొచ్చాడో, అలాంటి మార్పులు అటవీ శాఖలో కూడా తీసుకొచ్చేందుకు ఫుల్ ఫోకస్ పెట్టాడు. ఇందులో ఆయన ఎంత వరకు సక్సెస్ అవుతాడో చూడాలి. అటవీ భూములను ఆక్రమించుకున్న వారిలో కేవలం వైసీపీ నాయకులు మాత్రమే కాదు, కూటమి నాయకులు కూడా ఉండొచ్చు. మరి వాళ్లపై కూడా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటాడా లేదా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. రాయలసీమ ప్రాంతం లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దందా ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి ఆయనకీ ఎదురుగ నిలబడి పవన్ కళ్యాణ్ అతన్ని ఆటలను అరికట్టగలడా లేదా అనేది చూడాలి. ఒకవేళ అరికట్టగలిగితే పవన్ కళ్యాణ్ హిస్టరీ క్రియేట్ చేసిన వాడు అవుతాడు.

# పదకొండు దాటితే పని పడతాం

### డీఎస్పీ నరసింహమూర్తి

**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**




పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో రాత్రి పదకొండు గంటలు దాటి దుకాణాలు నిర్వహించినా, సరైన కారణం లేకుండా వీధుల్లో సంచరించినా చర్యలు తప్పవని శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి హెచ్చరించారు. ప్రజా భద్రత దృష్ట్యా సదరు నిర్ణయాన్ని కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో శనివారం డీఎస్పీ మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజా భద్రత, నేరాల అదుపు దృష్ట్యా పట్టణంలో రాత్రి పదకొండుపైన ఎవరూ దుకాణాలు నిర్వహించొద్దని సూచించారు. సరైన కారణాలు లేకుండా బయట సంచరించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను తమ ఇళ్లు, దుకాణాల వద్ద ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ భాగస్వామ్యంతో పట్టణంలో పలు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీసీ కెమెరాలతో క్రైమ్ రేట్ తగ్గించవచ్చు సిఐ గోపి సీసీ కెమెరాలు ప్రతి దుకాణంలో పెడితే రోడ్డు వైపు ఉండే విధంగా ఆ కెమెరాను అమర్చితే క్రైమ్ రేట్ తగ్గించవచ్చని ఆయన అన్నారు. దొంగతనం చేసిన గొడవలు జరిగిన, వెంటనే ముద్దాయిలను పట్టుకోవచ్చని తెలిపారు. అపార్ట్మెంట్ వారు, దుకాణాల నిర్వహించేవారు, జనావాసాలకు దూరంగా ఇల్లు కట్టుకున్న వారు, సహకరించి సీసీ కెమెరాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ గోపి, టూ టౌన్ సీఐ వెంకటేశులు పాల్గొన్నారు.

# "విశ్రాంత ఉపాధ్యాయునికి "సన్మానం"

### గురుభక్తితో అమెరికా సాఫ్ట్వేర్ ఇంజనీర్ విజయ మోహన్ రెడ్డివితరణ

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 9**



తనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుని గుర్తుపెట్టుకొని అమెరికాలో స్థిరపడ్డ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఆ ఉపాధ్యాయ దంపతులను ఘనంగా సన్మానించిన సంఘటన మండలంలోని కోడూరు గ్రామంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలివి. కోడూరు గ్రామానికి చెందిన విద్యార్థి కాపులూరు విజయ మోహన్ రెడ్డి ఉన్నత చదువులు చదివి అమెరికాలో స్థిరపడ్డారు. తన వంతు సేవా కార్యక్రమాలు చేయాలన్న తపన ఉండడంతో తనకు బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పి తనను ప్రయోజకునిగా చేసిన విశ్రాంత ఉపాధ్యాయుని సన్మానించదలిచారు ఈ క్రమంలో తన సహచరులు చెన్నపల్లి పాలెం గణిత ఉపాధ్యాయులు వార్త మోహన్ దృష్టికి తెచ్చారు. దీంతో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రావినూతల సాయి ప్రసాద్ సైన్స్ ఉపాధ్యాయులు సిహెచ్ విఫణికుమార్ జి పద్మజ ఎం ఉమా సుందరిసంయుక్తంగా విశ్రాంత ఉపాధ్యాయులు పమిడిపాటి పద్మనాభరావు సత్యవతమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తి ద్వారా చేసిన కృషిని కొనియాడారు విజయ మోహన్ రెడ్డిఉపాధ్యాయునిపై ఎంతో విశ్వాసం ఉంచుకొని సన్మానించడం అతని విజ్ఞతకు నిదర్శనమని వక్తలు పేర్కొన్నారు. విజయ్ మోహన్ రెడ్డి తమ పాఠశాల కువిద్యార్థులకు అవసరమైనసామాగ్రిఅందించినట్లు వారు తెలిపారు ఈ సన్మాన కార్యక్రమంలో విజయ్ మోహన్ రెడ్డి తల్లి లీలావతమ్మసోదరుడు రాజగోపాల్ రెడ్డి కోడూరు సత్యంశేషు శ్రీ రంగనాయకమ్మవి మాధవరావు శ్యామలమ్మ వివి రాజేశ్వరి పివి రాజ సులోచన ఎన్ సుధాకర్ నిర్మల శివప్రదీప్ వై సుధాకర్ బివి రమణయ్య వెంపులూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామ్ భీమా.. జీవిత ధీమా



**- దోర్నకల్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం**

**- అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అట్ల సురేష్**

**స్వర్ణసాగరం దోర్నకల్ ఫిబ్రవరి 08**

జీవిత బీమా అవసరంపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తూ ముందుకెళ్తున్నామని, తక్కువ ప్రీమియంతోనైనా ప్రతి కుటుంబం ఎంతో కొంత బీమాను కలిగి ఉండాలన్నదే తమ ఉద్దేశమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అట్ల సురేష్ అన్నారు.శనివారం దోర్నకల్ నాలుగో ప్రధాన వీధిలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీస్ ప్రారంభోత్సవం జరిపారు. ప్రతి వ్యక్తి జీవిత బీమా పాలసీ చేసుకుంటే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీ కొండంత అండాగా నిలుస్తుందని అన్నారు.నూతన మేనేజర్ జి.నాగరాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సిబ్బందికి జ్ఞాపికలు ప్రశంసా పతలు అందజేశారు.కార్యక్రమంలో పురపాలక మాజీ చైర్మన్ వీరన్న,ఖమ్మం డివిజన్ మేనేజర్ చిరంజీవి,బ్రాంచ్ మేనేజర్ సురేష్, మాజీ ఎంపీటీసీ సునీత శ్రీనివాస్, డెవలప్మెంట్ ఆఫీసర్స్,సేల్స్ ఆఫీసర్స్ తదితరులున్నారు...

# ఢిల్లీ విజయంపై ఇందుకూరుపేట బిజెపి సంబరాలు



**ఉత్సాహంగా బిజెపి శ్రేణులు**

**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 9**

మండలం లోని కొత్తూరు గ్రామం మండల ఆఫీస్ కూడలి లో భారతీయ జనతా పార్టీ నాయకులు ఢిల్లీ లో బీజేపీ గెలిచిన సందర్భంగా బాణా సంచా పేల్చి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాలలో చేవూరు వెంకట్రావు, సిహెచ్ గాంధీ,కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, అతిపాటి శరత్,దొంతాల మహేష్, నెల్లూరు శ్రీనివాసులు, నెల్లూరు వెంకటశేషయ్య, లేబూరు సతీష్ రెడ్డి,చిలకూరు సుదీప్ రెడ్డి, ముసలి శ్రీనివాసులు, నేత్రంబాక శివప్రసాద్, తువ్వర రాంబాబు,మేనాటి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# ఢిల్లీ లో బీజేపీ గెలుపు పై వరదయ్యపాలెంలో సంబరాలు.

**వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 08**



వరదయ్యపాలెం బస్ స్టాండ్ ఆవరణలో బీజేపీ మండల అధ్యక్షుడు ఢిల్లీ ప్రకాష్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.బాణాసంచా పేల్చి, మిఠాయి పంచి తమ అభిమానం చాటుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ నేత గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ అభివృద్ధిని చేసి వికసిత్ భారత నిర్మాణంలో భారత ప్రధాని మోదీ మార్కు గెలుపుకు, కీలక మలుపు అయిందన్నారు. మోదీ ఒక బ్రాండ్ గా మారి ఢిల్లీ ప్రజల మనసులు గెలిచారన్నారు, బీజేపీ గెలుపుకు కృషి చేసిన అందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దిలీప్ రాయల్,జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు,జనసేన నాయకులు పసుపులేటి విజయ్ కుమార్, భారత్ గ్యాస్ అధినేత,వెంకటేష్, బిజెపి మహిళా సీనియర్ నాయకురాలు సుబ్బరత్నమ్మ,స్వీట్స్ మురళి, పోలూరు భాస్కర్,యురాధాకృష్ణ, వేలూరు సూర్యనారాయణ, తెలుగుదేశం నాయకులు మునెయ్య,గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజధాని లో బిజెపి విజయ డంకా ..




**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్ర రెడ్డి..**

**పెళ్ళకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 8.**



దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ డంక మోగించిందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్రరెడ్డి వెల్లడించారు. తల్వాయిపాడు లోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. దేశ ప్రధానిగా మోడీ అనేక సంస్కరణలను అమలు చేస్తూ దేశాభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. దేశానికి జీవనాడి అయినా అన్నదాతల శ్రేయస్సు కోసం క్రమం తప్పకుండా పిఎం కిసాన్ రైతుల ఖాతాలో జమ చేస్తున్న ఏకైక నేత నరేంద్ర మోడీ అంటూ ప్రశంసించారు. ప్రపంచ స్థాయిలో దేశానికి ఒక మంచి గుర్తింపు తీసుకొచ్చిన మహా మేధావి అని మోడీని కీర్తించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మురళి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# విజేతను సత్కరించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**కోవూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 8:**

విజయవాడలోని కృష్ణా నది 1. 5 కిలోమీటర్ల క్రాసింగ్ రాష్ట స్థాయిలో పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచిన నెల్లూరు వాసి తులసి నాగరాజును కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు సన్మానించారు. నెల్లూరు నగరంలోని టౌన్ హాలులో పెన్నా స్విమ్మర్స్ ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో నెల్లూరు వాసికి ద్వితీయ బహుమతి దక్కడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. మన జిల్లా నుంచి 33 మంది రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాల్గొనేలా శిక్షణ యిచ్చిన పెన్నా స్విమ్మర్స్ అసోసియషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నలుబోలు వెంకట రమణా రెడ్డి, మోపూరు పెంచలయ్య, మునగా నాగేశ్వరరావు, మేకల వెంకటేశ్వర్లు నాయుడు, తిరుమూరు అశోక్ రెడ్డి, నెల్లూరు రమణా రెడ్డి , కెవి సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ గెలుపు తో రేణిగుంట లో అంబరాన్నాంటిన సంబరాలు

**కోలాహాలంగా బీజేపీ, తెలుగు దేశం కూటమి నాయకులు విజయోత్సవ వేడుకలు**

**రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 08**



భారతీయ జనతా పార్టీ రేణిగుంట మండలం పార్టీ నేతృత్వంలో పట్టణంలోని బస్సు స్టాండ్ వద్ద మరియు ఎన్టీఆర్ కూడలి వద్ద బీజేపీ టీడీపీ నేతృత్వంలో భారీ స్థాయిలో విజయోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయుకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కారు వలన ఢిల్లీ అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేస్తే, కేజ్రీవాల్ ఢిల్లీని భ్రష్టుపట్టించారు. వాయు, రాజకీయ కాలుష్యంతో కలుషితం జరిగిందన్నారు. ఈ గెలుపు ఢిల్లీ అభివృద్ధికి మలుపు అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బీడీ బాలాజీ, మండలం అధ్యక్షులు ప్రేమ్ కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజా రాయల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, మాజీ జిల్లా కోశాధికారి శ్యామ్ చంద్ గెహ్లాట్, రాజా శేఖర్, వేణు గోపాల్, కేశవులు, అశోక, జాన్ మధుకర్, ఆకుల ప్రభాకర్, టిడిపి నాయకులు డి పుష్పనాదం, అంబికాపతి, సాగర్, సుమన్, ఎంజీ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో గెలుపుతో బిజెపి శ్రేణులు సంబరాలు



**స్వర్ణసాగరం. రామకుప్పం. ఫిబ్రవరి 8**

రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ గెలుపొందడంతో రామకుప్పం మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఆటో సర్కిల్ నందు బాణసంచా కాల్చి సీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ఆంజనేయులు నాగరాజు జయసింహ జనార్దన్ రెడ్డి బీఎమ్ కుమార్ కమల్ నాథ్ రెడ్డి గజేంద్ర రెడ్డి గోవిందప్ప అప్పు స్వామి అమర్నాథ్ రెడ్డి మురళి ఆనంద్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మోడీ కి అండగా నిలిచి ఢిల్లీ ప్రజలు..బిజెపికి భారీ విజయం.




**ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ పై బీజేపీ భారీ విజయం సాధించిన సందర్భంగా సంబరాలు**

**బాణ సంచా కల్చి కేక్ కట్ చేసిన బిజెపి కార్యకర్తలు**

**మండల బీజేపీ అధ్యక్షుడు గంగసాని నారప రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి**

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 08

ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ పై బీజేపీ బారి విజయం సాధించిన సందర్భంగా హుజుర్ నగర్ బీజేపీ మండల అధ్యక్షుడు గంగసాని నారప రెడ్డి ఆధ్వర్యంలో హుజుర్ నగర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సమక్షంలో సంబురాలు చేస్తూ బాణసంచా కాల్చారు.అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు గంగసాని నారప రెడ్డి మాట్లాడుతూ దేశం అంతా బీజేపీ ని చూస్తుంది ప్రపంచము అంత మోడీ వైపు చూస్తోంది.విశ్వ గురు స్థానానికి భారత్ ని తీసుకెళ్తున్న మోడీ కి ఢిల్లీ ప్రజలు అండగా నిలిచారు,ఘన విజయాన్ని అందించి ఢిల్లీ సింహాసనం పై బీజేపీ పార్టీని కూర్చోపెట్టారు.ఇదంతా మోడీ వల్లనే సాధ్యం అయ్యిందని ఢిల్లీలో అప్,కాంగ్రెస్ లోపాయకారి ఒప్పందంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చి బీజేపీ కి రానీయకుండా కాంగ్రెస్ కి రా వాలని అతి తెలివితో అనధికార,అనైతిక పొత్తు పెట్టు కున్నారు,అయినా ఢిల్లీ లో అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు చీపిరి కట్టతో పూర్తిగా ఊడ్చేశారు.ఏకంగా ఆప్ అధినేత కేజ్రీ వాల్ ను ఘోరంగా ఓడించారని కేజ్రీవాల్ కుంభకోణాలు చేయటం లో ఆరితేరిన వాడు.సామాన్యుడు ముసుగు వేసు కొని దేశ వ్యతిరేక శక్తులు ఖలిస్తాని ఉగ్రవాదులతో సంబం ధాలు పెట్టుకొని దేశ వ్యతిరేకంగా పని చేసాడు,చేస్తున్నాడని లిక్కర్ స్కాం లో అడ్డంగా దొరికి కూడా దొంగ నాటకాలు ఆడుతున్నాడు.అన్న హాజారే ఉద్యమలో బ్లాక్ షీప్ లా చేరి,ఉద్యమాన్ని హైజాక్ చేసి,ఆ తర్వాత సామాన్యుడిని అంటూ ఆప్ పార్టీ ని పెట్టి అధికాటంలోకి వచ్చి భారీగా స్కాములు చేస్తూ బాగా ఆస్తులు కూడగట్టుకున్నాడని ప్రజలు చీపిరి కట్ట తిరగేసి రప్పా రప్పా ఊడ్చేసరికి ఘోరంగా ఓడిపోయాడని ఇంకా ముందు ముందు కూడా ఆప్ ని అడ్రస్ లేకుండా ప్రజలు తరిమి తరిమి బొంద పెడతారని అన్నారు.ఇకనైనా రాహుల్ గాంధీ తెలివి తెచ్చుకోవాలని ఒక్క సీట్ కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ కి ప్రజలు బుద్ధి చెప్పారని కాంగ్రెస్ ని ప్రజలు ఇక నమ్మరని రేపు జరిగే ప్రతి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ ని ఒడిస్తారని దేశ కోసం పాటుపడకుండా వాళ్ళ స్వంత లాభం కోసం స్కాంలతో అవినీతితో దేశాన్ని దోసుకున్నారని 70 ఏళ్ళ పరిపాలనలో దేశాన్ని పూర్తిగా నాశనం చేశారని తెలంగాణలో కాంగ్రెస్ కి మేమె పోటీ ఈ సారి ఎలక్షన్స్ లో కాంగ్రెస్ ని గద్దె దించుతామని రేవంత్ రెడి ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసే దాకా పోరాడుతామని ప్రతి క్షణం కాంగ్రెస్ కి కంటి మీద కునుకు లేకుండా చేస్తామని మేము త్వరలో అధికారంలోకి వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హుజూర్ నగర్ టౌన్ అధ్యక్షుడు ఇంటి రవి,రూరల్ అధ్యక్షుడు నారపరెడ్డి, మాజీ రూరల్ దక్షుడు కుందూరుకోటి రెడ్డి,రామరాజు,కంటూనాగరాజు,విజయ్,మురళి,గుండా గోపి, ఉపేందర్,నరేష్,హరీష్ తదితరులు పార్టీ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ నందు దస్త్రాలు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలి



**డి ఎస్పీ లక్ష్మి నారాయణ**

కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08:

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సూచన మేరకు ప్రకాశం జిల్లా, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ కురిచేడు పోలీస్ స్టేషన్ ను శనివారం ఆకస్మిక తనిఖీ చేసినారు. స్టేషన్ లో రోల్ కాల్ హాజరు అయ్యారు. హెల్మెట్ రక్షణ కవచం అని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సిబ్బందికి వివరించారు. సిబ్బంది యొక్క కిట్‌లను పరిశీలించారు. నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని స్టేషన్ అధికారులకు తెలియజేశారు. స్టేషన్ అధికారులకు దర్యాప్తులోని మెలుకువలను తెలిపి, దొంగతనం మరియు శారీరక నేరాలు పై దృష్టి పెట్టి త్వరితగతిన దర్యాప్తు ను పూర్తి చేయాలని ఆదేశించారు. కేసుల్లో సాక్షాధారాలు, సాంకేతిక ఆధారాలు పక్కాగా సేకరించి కేసులు పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్ నందు దస్త్రాలు పెండింగులో లేకుండా చూసుకోవాలని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీస్ స్టేషన్ సిబ్బంది, అధికారులు విజిబుల్ పోలీసింగ్ నందు పాల్గొనాలని, విజిబుల్ పోలీసింగ్ నందు వాహనాల తనిఖీలు రాత్రి గస్తీ విధులు నిర్వహించాలని, విధులు నిర్వర్తించేటప్పుడు ఒక చోట నిలబడి కాకుండా, తను ఉన్న ఏరియా మొత్తం పర్యవేక్షిస్తూ నేరాలు, రాంగ్ పార్కింగ్ లేకుండా చూసుకోవాలని తెలియ జేశారు.

# ఢిల్లోలో బీజేపీ విజయం గర్వించదగ్గ విషయం...జిల్లా మాజీ అధ్యక్షులు డా. చంద్రప్ప.



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

ఢిల్లోలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం గర్వించదగ్గ విషయమని తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డా. చందప్ప వ్యాఖ్యానించారు. అభివృద్ధి కోసం ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆశీర్వదించారని ఆయన గుర్తు చేశారు. గత 10 సంవత్సరాల ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో అభివృద్ధి కుంటుబడిందని , అందుకే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారని డా. చంద్రప్ప ఆరోపించారు. అవినీతికి ఆస్కారం లేకుండా పరిపాలన చేస్తానని అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్, అవినీతే ఏకైక ఆశయంగా ఆమ్ ఆద్మీ పార్టీని నడిపించారని ఆయన దుయ్యబట్టారు. దేశంలో అభివృద్ధి బీజేపీతోననే సాధ్యమనే వాస్తవాన్ని దేశ ప్రజలు గ్రహించారని అన్నారు. ఇకనైనా ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు ఇతర ప్రాంతీయ పార్టీలు ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం కాకుండా అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం పని చెయ్యాలని డా. చంద్రప్ప హితువు పలికారు. ఢిల్లీలో బీజేపీ విజయంతో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ ఢిల్లీ మరింత అభివృద్ధి చెందేలా చేస్తారని ఆయన ప్రశంసించారు.

# మన్నేపల్లి కార్తీక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఉగ్ర పుట్టినరోజు వేడుకలు

సి యస్ పురం , స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08.



కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలను బెంగళూరులో సిఎస్పురం మండల తెలుగు యువత నాయకులు మన్నేపల్లి కార్తీక్ ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు అనంతరం అనాథ పిల్లలకి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మన రవనయ్య, రవణారెడ్డి, మన్నెపల్లి సాయి, సురేంద్ర, కొండయ్య, పాడే బాలు టీడీపీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# కోవిలంపాడులో ఘనంగా ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు



సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08.

సిఎస్పురం మండలం కోవిలంపాడు గ్రామంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా సిఎస్పురం మండలం టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య ఆదేశాలతో కోవిలంపాడు తెలుగుదేశం పార్టీ, బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమడసాని బాల కేశవరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన మాజీ కమిటీ మెంబర్ పాలపర్తి నారాయణరావు, నీటి సంఘం అధ్యక్షుడు దొనపాటి మోహన్ రెడ్డి , షేక్ అహ్మద్ బాషా, విద్యా కమిటీ చైర్మన్ లు సంధలూరి బాలకాశయ్య, కాలువ నరసయ్య, చావా వెంకటసుబ్బయ్య జనసేన పార్టీ నాయకులు తలకట్ల కోటయ్య, తలకట్ల ప్రేమ్ రాజ్, రావుల సూరి, అరవ నారాయణ, మోసే, ఖలీల్, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కడియాల లలిత్ సాగర్



దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08:

దర్శి నగర పంచాయతీ లోని చింతలపాలెం లోని 20 వ వార్డ్ కౌన్సిలర్ కనకం శ్రీనివాసరావు తల్లి కనకం సుబ్బులు ఇటీవల మృతి చెందగా శనివారం దశ దిన కర్మ సందర్భంగా టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కనకం సుబ్బులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.

# ఘనంగా ఉగ్ర జన్మదిన వేడుకలు



సియస్ పురం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 08.

మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేకును కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. తమ అభిమాన నాయకుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మన్నె పల్లి శ్రీనివాసులు, మండల క్లస్టర్ ఇంచార్జి యస్సీ మాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, సర్పంచ్ శ్రీ రామ్ పద్మావతమ్మ, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, అట్లూరి రామకృష్ణంరాజు, డి.తిరుపతయ్య నాగభూషణం, గురు కృష్ణ, వెంకటస్వామి, ప్రసాదు, చావా శేఖర్, సత్యం, శ్రీను, రాజ్జబ్ భాష, పోకల రవిచంద్ర, మోహన్ రెడ్డి, అమడసాని బాలకేశవరెడ్డి, సంధలూరి బాలకాశయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# టిడిపి, జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు



సి యస్ పురం స్వర్ణసాగరం, ఫిబ్రవరి 8:

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను సిఎస్పురం మండల తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పూనాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఉగ్ర చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఉగ్ర నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, నియోజకవర్గ అభివృద్ధి ఆయనతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్కే వలి, శ్రీను కింగ్ కాంగ్, చిన్నా, వీరు, బాలన్న, మెరం రమేష్, జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవి కుమార్, బత్తుల బోసు, గుర్రం రమేష్, ప్రసాదు, శుభం తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను విజయవంతం చెయ్యాలి

స్వర్ణ సాగరం పోలవరం ఫిబ్రవరి 8



పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు త్వరలో జరగబోవు ఉమ్మడి గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికై పోలవరం నియోజకవర్గం తరపున ఏకగ్రీవం చేయాలని శాసనసభ్యులు చిర్రి బాలరాజు , పోలవరం నియోజకవర్గం ఎంమ్మెల్యే కేంద్ర కార్యాలయం జీలుగుమిల్లి బర్రింకలపాడు లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో దిశానిర్దేశం చేసారు, కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నియోజకవర్గ,మండల, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు స్వీకరిస్తున్న...ఎమ్మెల్యే బొజ్జల



స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం చేపట్టి స్వయంగా ఎమ్మెల్యే ప్రజల నుంచి పిర్యాదులు తీసుకున్నారు త్వరతిగతిన వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల తాసిల్దార్ మధుసూదన్ రావు, శ్రీకాళహస్తి మండల తాసిల్దార్ లక్ష్మీనారాయణ, నాయకులు చెంచయ్య నాయుడు, విజయ్ కుమార్, కాసరం రమేష్,మినరల్ రవి, మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు

సి యస్ పురం , స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08.



జనమెరిగిన జననేత–కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డా" ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి జన్మదిన రోజు సందర్భముగా కనిగిరి నియోజకవర్గ సి.ఎస్.పురం మండల నాయకులు మాజీ ఎం.పి.పి. తోడేటి పెద్ద అల్లూరయ్య, జిల్లా గొర్రెల సంఘం చైర్మన్ తోడేటి గోపి, అంబవరం కొత్తపల్లి మాజీ సర్పంచ్ వెంకట్రామరాజు, మండల నాయకులు బొబ్బూరి రమేష్, జి వి ఛారిటబుల్ ట్రస్ట్ చింతలపూడి శ్రీనివాస వర్మ, మండల కూటమి నాయకులు, చెన్నపునాయుని పల్లి టీడీపీ నాయకులు,యువ అధ్యక్షుడు యనమల వెంకట నాగార్జున మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కేక్ కటింగ్ చేసి శుభకాంక్షలు తెలిపారు.

## గోవింద్ గౌడ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ సామన్వయ కర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప



**గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 08**

గుడిబండ మండలం మాజీ సింగల్ విండో అధ్యక్షులు కరికెర గోవింద్ గౌడ్ నిన్న గుండె పోటు తో మృతిచెందటం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు హెచ్ బి నర్సేగౌడ్ , మడకశిర వైసీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప , గుడిబండ మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు , సీసీ గిరి సర్పంచ్ డీ ఎల్ యంజార్ గౌడ్ వారి స్వగ్రామమైన కరికేరా గ్రామానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరికెర సర్పంచ్ గౌరమ్మ శివకుమార్ మరియు స్థానిక నాయకులు కూడా నివాళులు అర్పించడం జరిగింది .

## ఆర్ఆర్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా ఉగ్ర జన్మదిన వేడుకలు



**పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 08.**

బెంగళూరులో బీటీఎం సెకండ్ లేఅవుట్ లో మన డైనమిక్ లీడర్ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆర్ఆర్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేకును కట్ చేసి ఒకరు ఒకరు తినిపించుకున్నారు తమ అభిమాన నాయకుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ చిన్న భాష, కోవిలంపాడు రుసుం మున్నా, శివ నారాయణ రెడ్డి, షేక్ చిన్న, చిన్న పరీదు, అహ్మద్ బాషా, నాయబ్ రసూల్, గూగుల్ పల్లి సయ్యద్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రన్న జన్మదిన సందర్భంగా పాఠశాలకు వాటర్ ఫ్రిజ్ బహూకరించిన ఆకుపాటి





**పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 08.**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పామూరు పట్టణంలోని అంకాలమ్మ వీధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల సౌకార్యార్థం మంచి నీటి ఫ్రిజ్ ని ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు స్థానిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ బహుకరించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నం శెట్టి పద్మ , విద్యా కమిటీ చైర్మన్ టీడీపీ నాయకులు నీరుకట్టు రసూల్ పాఠశాల సిబ్బందితో కలిసి ఆకుపాటి వెంకటేష్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నంశెట్టి పద్మ, విద్యా కమిటీ చైర్మన్ టిడిపి నాయకులు నీరుకట్టు రసూల్, ఇండ్ల నరసింహారావు, జైపాల్ రెడ్డి, గాడి మాలకొండయ్య, పుప్పాల రామ్మూర్తి, పాతపాటి బ్రహ్మనాయుడు, షేక్ చాంద్ బాషా, లక్కనబోయిన ఏడుకొండలు, గంజికుంట సుబ్రమణ్యం, సిద్ధవటం ఆదినారాయణ రెడ్డి, కటకం భాను, రాగి ఏడుకొండలు, జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

**కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08:**



మండల కేంద్రమైన కురిచేడు వాల్మీకి బజార్లో ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకె శ్రీను కుమార్తె పుష్పాలంకరణ వేడు కలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించారు. వీరి వెంట జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య, యంపిటీసి బుల్లం వెంకట నర్సయ్య, జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, మాజీ ఏయంసివైస్ చైర్మన్ కండె గంగయ్య యాదవ్, నియోజకవర్గం బిసిసెల్ అధ్యక్షులు నిమ్మకాయల రాజయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు పోతిరెడ్డి నాగిరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, నాయకులు మేరువ పిచ్చి రెడ్డి, నుసుం ప్రతాప్ రెడ్డి, సారెడ్డి నాగిరెడ్డి, బొరిగొర్ల చిన్న గోవిందు, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, కౌలూరి నర్సింహులు, అంకె గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, అనుగొండ వెంకటనారాయణ, తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో సత్తా చాటిన కదిరి బాబురావు ఉద్యాన కళాశాల విద్యార్థులు

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 8:**

డాక్టర్ వైయస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల రాష్ట్ర స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలు నాలుగు రోజులపాటు అన్నమయ జిల్లాలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో జరిగాయి. ఈ క్రీడా పోటీలలో సీయస్ పురం కదిరి బాబురావు ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచారు. లక్ష్మి హారిక లాంగ్ జంప్ , హై జంప్ లో మొదటి స్థానం,విష్ణు 100 మీటర్స్ రన్నింగ్ లో రెండవ స్థానం, లాంగ్ జంప్ లో మూడవ స్థానం, చరణ్ తేజ 200మీటర్స్ రన్నింగ్ లో ద్వితీయ స్థానం.పవన్ కుమార్ హై జంప్ లో ముడవ స్థానం, ఆదిలక్ష్మి క్లే మోడలింగ్ లో మూడవ స్థానం సాధించారు. అన్ని క్రీడల్లో పోటీపడి ప్రతిభ కనబరిచి




విజేతలు గా నిలిచారు. ఈ సందర్భగా శుక్రవారం రాత్రి డాక్టర్ వైయస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ .బి గోపాల్,డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సూర్య కుమారి గెలుపొందిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించి ఇదే స్ఫూర్తి తో విద్య,క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిజికల్ మాస్టర్స్ బి రవీంద్రబాబు, బి మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి విజయం పట్ల పామూరులో బిజెపి నేతల సంబరాలు





### హర్షంవ్యక్తంచేసిన కొండిశెట్టి వెంకటరమణయ్య

**పామూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 08.**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల కనిగిరి నియోజకవర్గ కొండిశెట్టి వెంకటరమణయ్య వర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పామూరు పట్టణంలో విజయోత్సవ కార్యక్రమంను మండల బిజెపి అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి శ్రీను అధ్యక్షతన ముఖ్యఅతిథిగా కనిగిరి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, బిజెపి, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొని సాయంత్రం ఐదు గంటలకు మమ్మీ డాడీ సెంటర్లో ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీ గెలుపుతో విజయోత్సవ సంబరాలు బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ, ఆనందోత్సాహాల మధ్య ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండిశెట్టి వెంకట రమణయ్య మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో అక్కడ ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని, రాహుల్ గాంధీ, అరవింద్ కెజ్రీవాల్ హామీలను ప్రజలు నమ్మలేదని ఆప్ మరియు కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఫలితాలను బట్టి అర్థమవుతోందన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం అని కాంగ్రెస్ మరియు ఆప్ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు వారిని తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనుకున్నారని, గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. గత 27 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీకి ఇంత పెద్ద విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు మరియు బిజెపి నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, టీడీపీ నాయకులు నర్సింగు సాంబశివరావు,పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, ఉప్పలపాటి హరిబాబు, అమీర్, పాలపర్తి రమణయ్య,బీజేపీ నేతలు సుబ్బారావు,సుబ్బయ్య,విజయ్ కుమార్ చారి, హజరత్, అరవింద్, పందిటి శ్రీను,జనసేన నాయకులు రామిశెట్టి సునీల్, జి సునీల్, మీనిగ శ్రీను, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గుండె నొప్పికి ఉచితంగా ఇంజక్షన్



### ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08:**

నేటి సమాజంలో గుండె నొప్పితో బాధపడుతూ, గుండెపోటుతో చాలామంది మృతి చెందుతున్నారు. ఇటువంటి సమయంలో నేటి ప్రభుత్వం పేదల గుండెకు భరోసాగా, 45 వేల రూపాయలు విలువ చేసే ఇంజక్షన్ వేయించి, ప్రాణాల నుండి కాపాడటం జరుగుతోందని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ గుండెపోటు అనేది అధికంగా బీపీ, షుగర్ ఉన్నవారికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. చాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మికంగా ఆయాసం రావడం, గుండె దడ రావడం, స్పృహ కోల్పోవడం లాంటివి గుండెపోటు లక్షణాలు అని తెలిపారు. ఇటువంటి లక్షణాలు ఉన్నప్పుడు వెనువెంటనే మొదటి గంటలోపు తాము ఇచ్చే వైద్య చికిత్సలతో పాటు ఇంజక్షన్ వేయించుకున్నప్పుడు పూర్తి దశలో ప్రాణము నుండి కాపాడగలమని వారు తెలిపారు. ప్రభుత్వమే 45 వేల రూపాయలు విలువచేసే ఇంజక్షన్ పేద ప్రజలకు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. స్టెమి గుండెకు భరోసాగా ఉంటుందని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్నవారు మొదటి గంటలోనే అత్యంత కీలకంగా భావించి వెంటనే ప్రాణాలను కాపాడుకోవడానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు అందించుకోవాలని తెలిపారు. గుండెపోటు వచ్చిన గంటలోపే టెనెట్ ప్లేస్ అనే ఇంజక్షన్ తో ప్రాణాలను రక్షించే అవకాశం ఉందని తెలిపారు. పేదల కోసమే ప్రభుత్వం ఇటువంటి సేవలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు మా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక పరీక్షలను నిర్వహించి మొదటి గంటలోనే టెనెట్ ప్లేస్ అనే ఇంజక్షన్ ను 24 మంది రోగులకు ఇచ్చి ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలిపారు. వీటిపై ఆసుపత్రికి వచ్చే రోగులకు కూడా ప్రతిరోజు అవగాహన చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. గుండెకు సంబంధించిన ఎటువంటి ఇబ్బందులు కలిగిన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స తో పాటు గుండెపోటు భవిష్యత్తులో రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 8**



ఈనెల 10వ తేదీన మడకశిర లోని తహసిల్దార్ కార్యాలయం నందు జరిగే డివిజన్ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను అమరాపురం మండలం ప్రజలు ,రైతులు సద్వినియోగం చేసుకోవాలని అమరాపురం తహసిల్దార్ నరసింహం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెవిన్యూ డివిజన్ అధికారి మరియు డివిజన్ స్థాయి అన్ని శాఖల అధికారులు మండల అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నందున ప్రజల సమస్యలు వారికి విన్నవించుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ ఆధార్ కార్డు, సెల్ ఫోన్ నెంబర్లతో రావాలన్నారు.

# దెబ్బతిన్న మిర్చి పంటను పరిశీలించిన బూచేపల్లి సుబ్బారెడ్డి, వెంకాయమ్మ



**దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08:**

దర్శి నియోజకవర్గం,ముండ్లమూరు మండలం, ఉమామహేశ్వర అగ్రహారం గ్రామములో వైరస్ తో దెబ్బతిన్న మిర్చి పంటను దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ రైతుల తో కలిసి పరిశీలించారు.

# నూతన బైక్ ను ఆవిష్కరించిన యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రవికిరణ్



**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ రోడ్డులో ఉన్నటువంటి సుజుకి షోరూంలో శనివారం యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ రవికిరణ్ చేతుల మీదగా న్యూ మోడల్ యాక్సిస్ 125 నూతన బైక్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడేటటువంటి విధంగా అతి తక్కువ ధరలకే సుజుకి శివ సాయి ఎంటర్ప్రైజెస్ లో వెహికల్ అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాడేటి ఆదేమ్మ, సుజుకి బ్రదర్స్ బాలసుబ్రమణ్యం, రవి, జనమాల గురవయ్య, మహేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా ఇరిగేషన్ కాలువ ఆక్రమణ

### రైతుల ఫిర్యాదుతో కదిలిన ఇరిగేషన్ రెవిన్యూ యంత్రాంగం

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 9**



మండలంలోని వరిగొండ బిట్టు వన్ లో కొందరు రియల్టర్సుదర్జాగా ఇరిగేషన్ కాలువను ఆక్రమించుకొని నివాసాలు నిర్మించడంతో రైతాంగం తమ పంట పొలాలకుకాలువ లేక పోవడంతో ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారుల దృష్టికి తెచ్చారు.దీంతో రెవెన్యూ అధికారులు సర్వేయర్ బృందంతో కలిసి రెవిన్యూ రికార్డుల ప్రకారం కొలతలు వేశారు కాలవనాక్రమించిననివాసం వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.మొత్తం మీద వ్యవహారం వరిగొండలో చర్చనీయాంశంగా మారింది

# ముగిసిన అవధూత తిక్క నారాయణస్వామి 53వ ఆరాధన మహోత్సవ వేడుకలు

## శ్రీకృష్ణ చైతన్య భక్త మా భజన మండలి

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08:**



ధర్మవరం పట్టణంలోని సిద్దయ్యగుట్ట, సాయి నగర్, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గుడి దగ్గర గల శ్రీ అవధూత తిక్క నారాయణస్వామి 53వ ఆరాధన మహోత్సవ వేడుకలు ఈనెల ఏడవ తేదీ నుండి ఎనిమిదవ తేదీ వరకు అంగరంగ వైభవంగా భక్తాదులు, దాతలు, భజన మండలి ఆధ్వర్యంలో జరిగాయి. మొదటి రోజు అఖండనామ భజన తో 12 భజన మండలి బృందం వారు 24 గంటల పాటు భజనలు నిర్వహించారు. రెండవ రోజున గీతా పారాయణం ను గిర్రప్ప స్వామి శిష్య బృందం చే నిర్వహించడం జరిగిందని భజన మండలి వారు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా రక్తదాన శిబిరమును కూడా నిర్వహించడం జరిగిందని, ఈ శిబిరాన్ని వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం సిఐ మాటా ్లడుతూ మా నవ సేవయే మాధవ సేవ, అన్ని దానముల కన్నా రక్తదానం మిన్న అన్న స్ఫూర్తితో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. మొత్తం 52 ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతోమ ందికి స్ఫూర్తిని ఇస్తాయ ని, మా తరఫున కూడా ఈ భజన మండల వా రికి ఎల్లప్పుడూ మా స హాయ సహకా రాలను అ ందిసా ్తమని తెలిపారు. త దుపరి భజన మండలి వారు మంది రక్తదానం చేశారు. తదుపరి భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించామని తెలిపారు. వేడుకలో భాగంగా సాయంత్రం అవధూత తిక్క నారాయణస్వామి చిత్రపటాన్ని గురువుల ద్వారా పట్టణంలోని పలు కూడలిలో ఊరేగింపును కూడా నిర్వహించామని తెలిపారు. ఈ ఆరాధన వేడుకలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించి విజయవంతం చేసిన వారందరికీ కూడా భజన మండలి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ప్రతిరోజు పేదలకు ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని తెలిపారు. అంతేకాకు ండా ఉచిత సేవలో భాగంగా వైకుంఠ రథం, ఫ్రీజర్ బాక్స్ ,అంబులెన్స్ ను కూడా పేద ప్ర జలకు అందించడం మాకెంతో సంతోషాన్ని తృప్తిని ఇచ్చిం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ చైతన్య భక్త భజన మండలి కళ్యాణ్, నాగరాజు, సత్యమూర్తి చలపతి, సంజీ వరాయుడు తోపాటు అధిక సంఖ్యలో భక్తాదులు, దాతలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన శ్రీ ఉమా త్రిలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

## ఆలయ కమిటీ అధ్యక్షులు జెన్నే వెంకటేసు

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08:**



ధర్మవరం పట్టణములోని శ్రీ పేట బసవన్న కట్ట వీధి ( తేరు పక్క సందు) గల శ్రీ త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జెన్నే వెంకటేశు, ఉపాధ్యక్షులు జెన్నే సురేష్ కుమార్, ఆర్గనైజర్ బాలకృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థాన పునరుద్ధరణ కమిటీ కుటుంబ సభ్యులు, దాతలు, భక్తాదులు సహాయ సహకారములతో అంగరంగ వైభవంగా, సాంప్రదాయ పద్ధతిలో ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ, విజయ్ కుమార్ శర్మ వారి శిష్య బృందం ఆధ్వర్యంలో వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ ఎంతో భక్తితో ఈ వేడుకలను నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగిన ఈ కళ్యాణ ఉత్సవ వేడుకల్లో వందలాదిమంది పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నుల పండుగగా కళ్యాణ ఉత్సవాన్ని తిలకించడం జరిగింది. తొలుత గంగ, గణపతి పూజలు, పుణ్యాహవాచనం, పుష్పార్చన, కుంకుమార్చన, రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలతోపాటు అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భాగంగా పూల కైంకర్యానికి, అన్నదానానికి రూ.90,116 లు ఇచ్చిన ఉభయ దాతలు యనమల జయన్న యనమల శ్రీనివాసులు (శ్రీ ఓంకార్ సిల్క్స్, శ్రీ ఓంకార్ క్రియేషన్స్ శివానగర్– ధం ్మవరం), అదేవిధంగా వస్తురూపకంగా, తదుపరి నగదు రూపేనా 500 రూపాయల నుండి ఐదు వేల రూపాయల వరకు ధన, వస్తు రూపేనా ఇచ్చిన దాతల పేరిటన అర్చనలు, ప్రత్యేక పూజలను కమిటీ ఆధ్వర్యంలో అర్చకుల ద్వారా నిర్వహిస్తూ, సన్మానించారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలకు ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి, కళ్యాణ ఉత్సవ వేడుకలను తిలకించి, ప్రత్యేక పూజలను కూడా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో 4000 మందికి పైగా భక్తాదులకు అన్నదానం నిర్వహించారు. తదుపరి సాయంత్రం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో పట్టణ పురవీధులలో గ్రామోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తాదులు, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కారమే నా ప్రధమ కర్తవ్యం

**ప్రతి విన్నపాన్ని గౌరవంగా స్వీకరించి వ్యక్తిగతంగా దృష్టి సారిస్తా**

**ప్రజల్లో ఒక్కడినై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా**

**ప్రజల విశ్వాసమే మా బలం ప్రతి సమస్యకు త్వరిత పరిష్కారమే మా లక్ష్యం**

**పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.**

**ఐరాల ఫిబ్రవరి 8 స్వర్ణసాగరం**





గ్రీవెన్స్ డే కు పూతలపట్టు నియోజకవర్గ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. శనివారం మధ్యాహ్నం పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి పూతలపట్టు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అంశాన్ని స్పష్టంగా పరిశీలించిన మురళీమోహన్ కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని సమస్యలకు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. ప్రజా సమస్యలను ఓపికగా విని, వాటి పరిష్కారానికి తక్షణమే సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం నుండి 386 మందికి పైగా ప్రజలు తమ విన్నతులను ఎమ్మెల్యేకు అందజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల అమలు, ఆసుపత్రి వైద్య ఖర్చుల కోరకు, శ్మశాన వాటికకు దారి సమస్య, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు, భూవివాదాలు, వంటి సమస్యలు ప్రధానంగా ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పూతలపట్టు మీడియాతో మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శనివారం ప్రజల ప్రతి సమస్యను సానుకూల దృక్పథంతో పరిశీలించి, తక్షణమే చర్యలు తీసుకోవడం కోసం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నాం అని ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా చెప్పుకునే అవకాశం కల్పించడమే కాకుండా సమస్యలను కేవలం విని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ప్రజల విశ్వాసమే మా బలం. వారికి ఉన్న సమస్యలు పరిష్కారమయ్యే వరకు నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను గమనించడం, వాటికి పరిష్కార మార్గాలను కనుగొనడం మా కర్తవ్యమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల్లో ఉండాలన్నదే ముఖ్యమంత్రి అభిలాష అని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమ కోసం రోజుకు 18 గంటల పాటు కష్ట పడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు గ్రామాలు సుభిక్షంగా ఉండడం కోసం ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీఎం సూచించడం జరిగిందన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా పని చేస్తున్నట్లు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు.

# వెంకటయ్యకు న్యాయం చేయకుంటే.. 17న మఠం ముట్టడి





## దళిత సంఘాలు

**స్వర్ణ సాగరం –శ్రీకాళహస్తి**

కేవీబీపురం మండలం మఠం పంచాయతీ మాజీ దళిత సర్పంచి కలపాటి వెంకటయ్యకు న్యాయం చేయకుంటే ఈ నెల 17న మఠంను ముట్టడిస్తామని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. వెంకటయ్య దంపతులపై దాడి చేసిన పెత్తందారులపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శనివారం దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిన్నం కాళయ్య మాట్లాడుతూ మఠం ఘటన అంటరానితనానికీ, కుల వివక్షతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. వెంకటయ్యకు ప్రభుత్వం భూమిపై సర్వ హక్కులూ కల్పించినా కూడా అగ్రకులానికి చెందిన గల్లా సురేంద్ర కుటుంబం దాడి చేయడం వెనక రెవెన్యూ, పోలీసు వ్యవస్థల వైఫల్యం ఉందని విమర్శించారు. వెంకటయ్యపై దాడి జరిగి నాలుగు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు కేసు ఎందుకు నమోదు కాలేదని ప్రశ్నించారు. వెంకటయ్యపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, వారం రోజుల్లోగా భూమి అప్పజెప్పకుంటే ఈనెల 17న మఠం గ్రామాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కేవీపీఎస్ జిల్లా నాయకులు అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్, జైభీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య, కాంగ్రెస్ నాయకులు కూలి రవి, నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, చారులత, రాధమ్మ, రంగయ్య, బాదితులు వెంకటయ్య, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సంఘమిత్రలపై చీటింగ్ కేసు

**స్వర్ణ సాగరం –శ్రీకాళహస్తి**

తొట్టంబేడు మండలం చియ్యవరం పంచాయతీ మాజీ సంఘమిత్రలు మునిలక్ష్మి, మునిశేఖర్ లపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. వీరు పొదుపు సంఘాల సొమ్ము పెద్ద ఎత్తున స్వాహా చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ మేరకు ఆ గ్రామానికి చెందిన పలు పొదుపు సంఘాల లీడర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ సంఘమిత్రులపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఈశ్వరయ్య శనివారం తెలిపారు.

# ప్రారంభమైన ఏడవ స్టేట్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు

## యువర్స్ ఫౌండేషన్

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08:**



ధ్ర ధర్మవరం పట్టణములోని కొత్తపేట, రామ్ నగర్ లో గల ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏడవ స్టేట్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంటులు ప్రారంభం కావడం జరిగిందని యువర్స్ అధ్యక్షులు షీలా నాగేంద్ర కార్యదర్శి జయరాం కోశాధికారి వెంకటాద్రి మోహన్, పీఆర్వో రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చెస్ పోటీలు రెండు రోజులు పాటు (ఈనెల 7 అండ్ 8 వ తేదీలు) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివిధ జిల్లాల నుండి ఈ పోటీలకు రావడం జరిగిందని మొత్తం 250 మంది చెస్ క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. మొత్తం 60 వేల రూపాయల ప్రైజ్ నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. రెండవ రోజున విజేతలకు నగదు బహుమతులతో పాటు ట్రోఫులు, మెడల్స్, షీల్డ్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వచ్చిన క్రీడాకారులందరికి కూడా రెండు రోజులపాటు వసతి, భోజనం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్టేట్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి సుమన్, ఏపీ స్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, టోర్నమెంట్ హానేబుల్ ప్రెసిడెంట్ డాక్టర్ బి వి సుబ్బారావు పాల్గొనడం జరిగిందని తెలిపారు. వీరి ఇరువురి ద్వారా చెస్ పోటీలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం చెస్ పోటీల వల్ల కలుగు ఉపయోగాలను కూడా క్రీడాకారులకు వివరించడం జరిగిందని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు, హైయ్ బ్రో చెస్ అకాడమీ అనంతపురం ఆర్గనైజింగ్ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ నేతృత్వంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. చెస్ పోటీలు ఆడటంలో క్రీడాకారులు హోరాహోరీగా తమ సత్తాను చాటారని తెలిపారు. మొదటిరోజు ఏడు రౌండ్లు, రెండవ రోజు రెండు రౌండ్లతో ఈ చెస్ పోటీలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రె రమేష్ బాబు, వై కే. శ్రీనివాసులు, పోలా ప్రభాకర్, కోటేశ్వరరావు, సుంకు సుకుమార్, బండ్లపల్లి రంగనాథ్, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# పాములపాటి మాధవ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనముగా ఎమ్మెల్యే ఉగ్ర పుట్టినరోజు వేడుకలు


**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08.**



కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలను విజయవాడలో శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, మన్నే లక్ష్మీనారాయణ, ఓలేటి రాము, గోగినేని సింగయ్య, దేవరపు రవీంద్ర, ఆనంద్ లు కేక్ కట్ చేసి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# నెల రోజులుగా వెలగని వీధి దీపాలు

**స్వర్ణ సాగరం –శ్రీకాళహస్తి**



ఆ వీధి పై మున్సిపల్ శాఖ అధికారులు కత్తి కట్టారా అందుకే అక్కడ వీధి దీపాలు పనిచేయడం లేదా అంటే అవును అనుకోవాల్సిందే శ్రీకాళహస్తి పట్టణంలోని పక్కనే ఉన్న నగాచిపాలెం వీధిలో గత నెల రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు స్థానికులు పలుమార్లు సంబంధిత మున్సిపల్ అధికారులకు వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలో దొంగల బెడద ఎక్కువగా ఉందని దీనికి తోడు వీధి దీపాలు వెలగకపోవడం భయాందోళనకు గురవుతున్నట్లు స్థానికులు తెలియజేస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలకు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు

# ఢిల్లీలో బీజేపీ గెలుపు..దేశానికి మలుపు

**శ్రీకాళహస్తిలో కోలాహలంగా కోలా ఆనంద్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు**

**స్వర్ణ సాగరం– శ్రీకాళహస్తి**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి పట్టణంలోని బెరివారి మండపం కూడలి వద్ద భారీ స్థాయిలో విజయోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా టపా సులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కారు వలన ఢిల్లీ అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేస్తే.. కేజ్రీవాల్ ఢిల్లీని భ్రష్టుపట్టించారు. వాయు, రాజకీయ కాలుష్యంతో కలుషితం జరిగిందన్నారు. ఈ గెలుపు ఢిల్లీ అభివృద్ధికీ మలుపు అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, చిలకా రంగయ్య, సొట్ట సుకుమార్, బగీర్తి వెంకటేష్, కోలా గోవర్ధన్, కుప్ప ప్రసాద్, ధర్మయ్య యాదవ్, కూనాటి నాగరాజు, కోనేటి అయ్యప్ప, మోదుగుల నాగరాజు, రాఘవలు నాయుడు, హరీష్, మురళీ, వెంకటసుబ్బయ్య, పుణ్యం ఢిల్లీ కుమార్ రెడ్డి, అముదల మునిరాజ, కటికం చెందు, లింగబతిన గోపాల్, డక్కిలి శివ, నారాయణ, బొక్కసం యుగంధర్, కనపర్తి రవి తేజ, చొక్కాని రవిచంద్ర, పుచ్చకాయలు రమేష్ యాదవ్, హరి, ఢిల్లీ, రాజనాల, బిందు కుమార్, చిత్తికాటు బాలాజీ, గిరిధర్ సాయి, చైతన్య, సిద్ధూ, ప్రదీప్, తులసి, పవన్, నాని, గాలి రమేష్ నాయుడు, అబ్దుల్లా, పేట సుబ్రమణ్యం తదితులున్నారు.

# "ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన 'పద్మనాభరావు'

**సన్మాన సభలో వక్తలు**

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 9**



ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి పమిడిపాటి పద్మనాభరావు అని శనివారం నిర్వహించిన సన్మాన సభలో వక్తలు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. సుమారు 35 సంవత్సరాల పాటు ఉపాధ్యాయునిగా మనుబోలు వెంకటగిరి కోడూరు కొత్తకోడూరు వెంకన పాలెం చింతోపుమండల పరిషత్ పాఠశాలల్లో పనిచేసిఅధికారులు అనధికారులచేత ప్రశంసలు పొందారని వారు పేర్కొన్నారు ఆయన వద్ద విద్యఅభ్యసించిన వారు డాక్టర్లుగా ఇంజనీర్లుగా బ్యాంక్ అధికారులుగారాజకీయ నాయకులుగా ఉండడం విశేషమన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో కాపులూరు రాజగోపాల్ రెడ్డి వై సుధాకర్ బీవీ రమణయ్య తదితరులున్నారు

# పీఆర్ గేమ్‌లోకి ఆలస్యంగా వచ్చా..

'తండేల్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగచైతన్య ఆసక్తికర విషయాలు చెప్పారు. చిత్ర పరిశ్రమలో పీఆర్ యాక్టివిటీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో తమ సినిమాని ప్రమోట్ చేసుకోవడానికి ప్రతిఒక్కరూ పీఆర్‌లను నియమించుకుంటున్నారని అన్నారు. సోషల్ మీడియా వేదికగా మనం చేసే ప్రమోషన్స్ వల్లనే సినిమా ఆడియన్స్‌లోకి వెళ్తుందని అన్నారు. "పీఆర్ గేమ్‌లోకి నేను చాలా ఆలస్యంగా వచ్చాను. సోషల్ మీడియా కూడా అరుదుగా వాడుతుంటా. సినిమా కోసం వర్క్ చేశామా.. ఇంటికి వెళ్లామా.. మన జీవితం మనం చూసుకున్నామా అన్నట్లు ఉంటా. అంతేకానీ నాకు ఈ రాజకీయాలు తెలియవు. నువ్వు ఉన్న రంగంలో రాణించడం కోసం కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. అప్పుడు తప్పదు. గత రెండేళ్లలో పీఆర్ అనేది ఎక్కువైంది. ప్రతి నెలా సుమారు రూ.మూడు లక్షలు ఖర్చు పెట్టకపోతే నువ్వు సరైన దారిలో ఉన్నట్లు కాదు. ఏదైనా సినిమా రిలీజ్ అవుతుందంటే తప్పకుండా పీఆర్ కోసం ఖర్చు పెట్టాలి. సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకునేలా చేయాలి. అందులో తప్పు లేదు. కానీ కొంతమంది కావాలని అనవసర ప్రచారాలు చేస్తారు. పక్కనోడిని తొక్కేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అది నాకు ఏ మాత్రం అర్థం కాదు. అలా చేయడం కూడా తప్పు. పక్కనోళ్లను ఇబ్బందిపెట్టే బదులు.. ఆ సమయాన్ని మన ఎదుగుదల కోసం ఉపయోగించుకోవడం.. ఆ డబ్బుతో ప్రశాంతంగా ఇష్టమైన విహార యాత్రలకు వెళ్లడం చేయొచ్చు కదా" అని నాగచైతన్య అన్నారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' (%ఒప్పుఖఅనవశ్రీ%) సినిమాలో సాయిపల్లవి కథానాయికగా నటించారు. శుక్రవారం ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. నాగచైతన్య, సాయి పల్లవి నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.






# ప్రేక్షకులు 'ఒక పథకం ప్రకారం' హిట్ చేశారు

దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు సాయి రామ్ శంకర్ నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'ఒక పథకం ప్రకారం'. గార్లపాటి రమేష్ తో కలిసి దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ నిర్మించారు . ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీలక్ష్మి ఫిలిమ్స్‌పై బాపిరాజు ఈ మూవీని రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రిలీజ్ చేశారు. సినిమాకు వస్తున్న స్పందన పట్ల యూనిట్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. విలన్ ఎవరో కనిపెడితే పదివేలు ఇస్తామని చిత్రయూనిట్ ప్రకటించిన ఆఫర్‌తో సినిమా మీద అందరికీ ఆసక్తి ఏర్పడింది. దీంతో సినిమాకు మంచి ఓపెనింగ్ వచ్చాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి వస్తున్న ఆదరణను చూసిన చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చింది. శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన ప్రీమియర్ షోలో 18 మంది మీడియా సభ్యులు విలన్ ఎవరనేది ఇంటర్వెల్ కంటే ముందు సీక్రెట్ చిట్స్ ద్వారా తెలిపారు. ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 18 వేల రూపాయలను దర్శక నిర్మాతలు అందజేశారు సాయి రామ్ శంకర్ మాట్లాడుతూ.. "ఒక పథకం ప్రకారం' సినిమాను చాలా చోట్ల రిలీజ్ చేశారు. చూసిన ప్రతీ ఒక్కరూ అద్భుతంగా ఉందని అంటున్నారు. మేం అనుకున్నట్టుగానే అందరికీ రీచ్ అయింది. సముద్రఖని పాత్రకు అందరూ కనెక్ట్ అవుతున్నారు. పెద్ద ఓపెనింగ్స్ అని చెప్పను గానీ.. మా కథ, మా సినిమా బలంగా ఉందని చెప్పగలను. మా మూవీని చూసిన వారంతా మెచ్చుకుంటున్నారు. విలన్‌ను కనిపెడితే పది వేలు ఇస్తామని ప్రకటించాం. చాలా చోట్ల లక్కీ డిప్ ద్వారా ఆడియెన్స్‌కు బహుమతి ఇచ్చాం" అని అన్నారు. దర్శక, నిర్మాత వినోద్ విజయన్ మాట్లాడుతూ.. "ఒక పథకం ప్రకారం' సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని చోట్ల నుంచి మాకు ఆదరణ లభిస్తోంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత గార్లపాటి రమేష్ కూడా పాల్గొన్నారు.

# ఆ అలవాటు మానేసినప్పటి నుంచి క్లారిటీగా ఉన్నా

హీరో శివకార్తికేయన్ తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితుడే.. తమిళ్ లో హీరోగా రాణిస్తున్న శివ కార్తికేయన్. రెమో, వరుణ్ డాక్టర్, డాన్ లాంటి సినిమాలతో ఆకట్టుకున్నాడు. అలాగే తెలుగు దర్శకుడు అనుదీప్ తెరకెక్కించిన ప్రిన్స్ సినిమాతో తెలుగు ప్రేక్షకులు మరింత దగ్గరయ్యాడు. ఇక రీసెంట్‌గా అమరన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా తెలుగు, తమిళ్ భాషల్లో మంచి విజయాన్ని అందుకుంది. హీరోగా సినిమాల్లోకి అడుగుపెట్టడానికి ముందు, శివకార్తికేయన్ కోలీవుడ్ బుల్లితెరపై అనేక కార్యక్రమాలకు హోస్ట్‌గా వ్యవహరించాడు. అతను హోస్ట్ చేసిన దిస్, జోడి వంటి షోలన్నీ తమిళనాడు అభిమానుల నుంచి మంచి ఆదరణ పొందాయి. శివకార్తికేయన్ మొదట చిన్న తెర నుండి పెద్ద తెరకు హాస్యనటుడిగా అరంగేట్రం చేశాడు. 2012లో పాణిరాజ్ దర్శకత్వం వహించిన మెరీనా చిత్రంతో శివకార్తికేయన్ వెండితెరపై అడుగుపెట్టాడు. అందులో ఆయన నటించినప్పటికీ, పసంగ చిత్రంలో ప్రధాన పాత్రలో కనిపించారు. ఆ తర్వాత, ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వం వహించిన ధనుష్, శ్రుతి హాసన్ జంటగా నటించిన 3వ చిత్రంలో ధనుష్ స్నేహితుడిగా శివకార్తికేయన్ నటించారు.తమిళ్ ఇండస్ట్రీలో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. తమిళ సినిమాల్లో నటుడిగా, గాయకుడిగా, నిర్మాతగా, గేయ రచయితగా ప్రతిభను చాటుకున్నాడు శివకార్తికేయన్. హాస్య చిత్రాలలోనే కాకుండా సెంటిమెంట్ చిత్రాలలో కూడా నటించి మెప్పించాడు. శివకార్తికేయన్ నటించిన డాక్టర్, మావీరన్, అమరన్ చిత్రాలు ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందాయి. తాజాగా శివకార్తికేయన్ ఇటీవల చేసిన ఒక ప్రకటన ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. శివకార్తికేయన్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా తాను సోషల్ మీడియాను ఉపయోగించడం మానేశానని, సోషల్ మీడియాను ఉపయోగించడం మానేసినప్పటి నుండి స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటున్నానని అన్నారు. ఆ అలవాటు మనుకోవడంతో చాలా మార్పులు వచ్చాయి అని శివకార్తికేయన్ అన్నారు.





# బ్రహ్మానందంగారు నటించకపోతే ఈ సినిమా తీయలేం..

మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రం ఫిబ్రవరి 14న రాబోతోంది. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు %=జం% నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీ ఎత్తున నిర్మించారు. ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మీడియాతో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే? నిర్మాత రాహుల్ యాదవ్ మాట్లాడుతూ.. 'బ్రహ్మానందం' టైటిల్ మాకు దొరకలేదు. 'బ్రహ్మ ఆనందం' అని చివరకు మార్చాను. మా టీంలోని కో డైరెక్టర్ వీరు ఆ టైటిల్‌ను డిజైన్ చేశారు. నా ప్రతీ సినిమాను సొంతంగానే నిర్మించాను. ఈ మూవీని కూడా నా బ్యానర్ మీదే సొంతంగానే తీశాను. ఎలాంటి కొలాబరేషన్ పెట్టుకోలేదు. తాత, మనవడు రిలేషన్, కథ నాకు బాగా నచ్చింది. మంచి ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. మా తాత కూడా నన్ను సక్సెస్ ఫుల్‌గా చూడాలని అనుకున్నారు. కానీ మళ్లీ రావా టైంలోనే ఆయన స్వర్గస్తులయ్యారు. మా తాత గారికి నివాళిలా ఈ సినిమా ఉంటుందని కథకు ఓకే చెప్పా. బ్రహ్మానందం అనే టైటిల్‌తోనే దర్శకుడు అప్రోచ్ అయ్యారు. బ్రహ్మానందం గారు నటించకపోతే ఈ సినిమా తీయలేం. అదే విషయాన్ని ఆయనకు కూడా చెప్పాం. కథ విన్న తరువాత బ్రహ్మానందం గారికి కూడా చాలా నచ్చింది. ఇంత వరకు ఆయన్ను చూడనటువంటి పాత్రల్లో, ఎమోషన్స్‌లో చూస్తారు. ప్రస్తుతం బ్రహ్మానందం గారు ఎక్కువగా సినిమాల్ని చేయడం లేదు. చాలా సెలెక్టివ్‌గా పాత్రల్ని ఎంచుకుంటున్నారు. రంగమార్తాండ చూశాక ఆడియెన్స్ బ్రహ్మానందం గారిని చూసే కోణం మారిపోయింది. కమెడియన్ అంటే కేవలం నవ్విస్తారనే ముద్ర వేస్తాం. కానీ బ్రహ్మానందం గారు అద్భుతమైన నటులు. ఈ కథ నచ్చి బ్రహ్మానందం గారు వెంటనే ఓకే చెప్పారు. హీరో పాత్ర కోసం చాలా మందిని ట్రై చేశాం. వెన్నెల కిషోర్ గారి పేరుని బ్రహ్మానందం గారు రికమండ్ చేశారు. ఆయనకు కూడా స్క్రిప్ట్ పంపాం. ఆయన స్క్రిప్ట్ చదువుకున్నారు. హీరో బ్రహ్మ కారెక్టర్ కాకుండా.. ఫ్రెండ్ కారెక్టర్ గిరి బాగుంటుంది చేస్తానని వెన్నెల కిషోర్ గారు అన్నారు. ఆ తరువాత రాజా గౌతమ్ గారి పేరు చర్చల్లోకి వచ్చింది. కానీ అతను చేస్తే బాగుంటుందా?అని నాలో అనుమానం కలిగింది. కానీ రాజాని కలిసిన తరువాత అభిప్రాయం మారింది.